విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 207 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం | 16 | మార్చి | 2024 | పేజీలు : 12 | వెల: 2/-

వైఎస్ఆర్‌సిపిలోకి ముద్రగడ ఎంట్రీ

జగన్?తోనే కాపులకు ప్రయోజనాలు..

కాపు ఉద్యమనేత అనగానే మొదటగా గుర్తుకు వచ్చే పేరు ' ముద్రగడ పద్మనాభం'.వారసత్వ ఆస్థితో పాటు వందల ఎకరాల భూమిని కులం కోసం ఖర్చు చేసిన వ్యక్తి.. ఎన్నో ఏళ్లుగా కాపు ఉద్యమాన్ని మోయడమే కాకుండా విలువల కోసం ప్రాణమైన ఇచ్చే తత్వం ఆయనదని చెప్పుకోవచ్చు. కాపు ఉద్యమం కోసం పదవులు సైతం త్యాగం చేశారన్న సంగతి ప్రతి ఒక్కరికీ తెలిసిందే. తాజాగా ముద్రగడ వైఎస్ఆర్ సీపీలో చేరారు. దీంతో రాష్ట్రంలోని కాపులకు ప్రయోజనాలు చేకూరనున్నాయి.

కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :

త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఏపీలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అధికార వైసీపీతో పాటు విపక్ష కూటమి పార్టీలు గెలుపే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాయి. ఈ క్రమంలోనే ముద్రగడ పద్మనాభంతో పాటు ఆయన కుమారుడు గిరి తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్ఆర్ సీపీలో చేరారు. వీరి చేరికతో రాజకీయ వర్గాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.

స్వప్రయోజనాలను పక్కన పెట్టి కాపు సంక్షేమం కోసం పాటుపడిన ముద్రగడ.. అనేక పదవులను త్యాగం చేశారు. ఈ క్రమంలోనే తెలుగుదేశం పార్టీలో ఉన్న సమయంలో మంత్రి పదవిని సైతం వదులుకున్నారు. కాపు ఉద్యమ సమయంలో ముద్రగడతో పాటు ఆయన కుటుంబ సభ్యులను అప్పటి టీడీపీ ప్రభుత్వం అవమానించడం సంచలనంగా మారింది. చంద్రబాబు కావాలనే ముద్రగడను పోలీసులతో అరెస్ట్ చేయించారన్న వాదనలు కూడా వచ్చాయి. దీంతో కాపుల్లో చంద్రబాబుపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది.

కొన్ని రోజులపాటు రాజకీయాలకు దూరంగా ఉన్న ముద్రగడ.. ఈ మధ్య కాలంలో జనసేన పార్టీలో చేరతారనే ప్రచారం జోరుగా సాగింది. అయితే కుల రాజకీయాల నేపథ్యంలో పొత్తులో ఉన్న చంద్రబాబు ముద్రగడ చేరికను అడ్డుకున్నారని, దీని అంతటికీ నాదెండ్ల మనోహర్ సహకరించారని కొందరు బహిర్గతంగానే చెబుతున్నారని తెలుస్తోంది. ఆ తరువాత తాడేపల్లిగూడెంలో టీడీపీ – జనసేన సంయుక్తంగా నిర్వహించిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ కాపు ఉద్యమ నేతలైన ముద్రగడ పద్మనాభం, చేగొండి హరిరామ జోగయ్యలపై పరోక్ష విమర్శలు చేశారు. దీంతో కాపుల్లో టీడీపీ –జనసేన

వివరాలు 2లో..

మున్సిపల్ కార్మికులపై కేసులు ఎత్తివేత

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :

అమరావతి: సమ్మె సమయంలో మున్సిపల్ కార్మికులపై నమోదైన కేసులను ఉపసంహరిస్తూ ఏపీ హోంశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. సమ్మె సందర్భంగా మున్సిపల్ కార్మికులపై నమోదైన కేసులను ఉపసంహరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2023 డిసెంబరు 26 నుంచి 2024 జనవరి 11 తేదీ వరకూ నిర్వహించిన సమ్మె కాలంలో మున్సిపల్ అధికారుల ఫిర్యాదుల్ని వెనక్కు తీసుకుంటున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు డీజీపీకి పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మి లేఖ రాశారు. ఏలూరు, విశాఖ, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, కడపలలో నమోదైన కేసులను ఉపసంహరిస్తున్నట్టు హోంశాఖ తెలిపింది.

ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త డీఏ పెంపు



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం శుభవార్త అందించనుంది. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలను ఏపీ ప్రభుత్వం ప్రకటించనుంది. ఈ మేరకు కాసేపట్లో ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది. ఏప్రిల్ నెల జీతంతో కూడిన ఒక డీఏ.. జూలై నెల జీతంతో కూడిన మరొక డీఏ ఇవ్వనుంది ఏపీ ప్రభుత్వం.

రాజకీయ పునరావాస కేంద్రంగా ఏపీపీఎస్సీ: చంద్రబాబు

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :

సమర్థ చైర్మన్ లేకపోతే ఏపీపీఎస్సీ బోర్డు అంతా సర్వనాశనమవుతుందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఏపీపీఎస్సీ అక్రమాలపై ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. "ప్రతి ఒక్కరి ఆశ ప్రజాసేవ. ప్రజలకు సేవలందించాలని కొంత మంది గ్రూప్ పరీక్షలకు వస్తారు. మా హయాంలో నిజాయతీ గల వ్యక్తులను చైర్మన్‌గా నియమించాం. ఇప్పుడు రాజకీయ పునరావాస కేంద్రంగా ఏపీపీఎస్సీ మారిపోయింది. రాష్ట్ర యువతను దుర్మార్గంగా దగా చేసి వారి ఆశలు చంపేశారు. చైర్మన్‌గా నిక్కచ్చిగా వ్యవహరించిన ఉదయ్‌భాస్కర్‌ను మెడపట్టి బయటకు పంపారు. జగన్‌కు అనుకూలంగా వ్యవహరించిన గౌతమ్ సవాంగ్‌ను నియమించారు.

2018లో గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో అవినీతి రాజ్యమేలింది. గౌతమ్ సవాంగ్ ఏపీపీఎస్సీ చైర్మన్ అయ్యాక దురాలోచనకు తెరలేపారు. వాల్యుయేషన్‌ను దాచిపెట్టి మళ్లీ రెండోసారి చేశారు. రెండో మూల్యాంకనం

వివరాలు 2లో..

జగనన్నా.. అద్దం ముందు నిల్చొని ప్రశ్నించుకోండి..

షర్మిల తీవ్ర వ్యాఖ్యలు

కడప విశ్వంవాయిస్ న్యూస్

అన్నా అని పిలిపించుకున్నవారే హంతకులకు రక్షణ కల్పిస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి మరణంతో ఎక్కువగా నష్టపోయింది చిన్నమ్మ సౌభాగ్యమ్మ, ఆయన కుమార్తె సునీతాయేనని చెప్పారు. మాజీ మంత్రి వివేకా ఐదో వర్ధంతి సందర్భంగా కడపలో నిర్వహించిన స్మారక సభలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం జగన్(%ూ జ్ఞీస్ఘుఅ%)పై షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇంతలా దిగజారిపోతారని అనుకోలేదని వ్యాఖ్యానించారు. "హంతకులు ఎవరో కాదు.. బంధువులే అని సాక్ష్యాలు వేలెత్తి చూపుతున్నాయి. బాధితులకు భరోసా ఇవ్వాలన్న ఆలోచన లేకపోగా ఆరోపణలు చేస్తారా?ఇవాళ్టి వరకు హత్య చేసిన, చేయించిన

వివరాలు 2లో..

నేడు లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్..

మధ్యాహ్నం 3 గంటలకు ప్రకటించనున్న ఈసీ

న్యూఢిల్లీ సార్వత్రిక ఎన్నికలకు శనివారం (మార్చి 16) నగారా మోగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఈ మేరకు ఈసీ నేడు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. లోక్‌సభతో పాటుగానే.. ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా పోలింగ్ తేదీలను ప్రకటించనున్నారు.

ప్రస్తుత లోక్‌సభకు జూన్ 16వ తేదీతో గడువు ముగియనుంది.

వివరాలు 2లో..

ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసిన ఈడీ

హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :

భారాస ఎమ్మెల్సీ కవిత(%ఖుజఙ్ఘు%)ను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో శుక్రవారం మధ్యాహ్నం నుంచి బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో జాయింట్ డైరెక్టర్ నేతృత్వంలోని 8మంది అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం అరెస్టు చేస్తున్నట్టు ప్రకటించారు. ఏ ప్రాతిపదికన అరెస్టు చేస్తారంటూ ఈడీ అధికారులను కవిత ప్రశ్నించినట్లు తెలుస్తోంది.

అరెస్టుపై 14పేజీల మెమో..

దిల్లీ మద్యం కేసులో అరెస్టు చేసినట్టు ఈడీ అధికారులు కవితకు ఇచ్చిన మెమోలో పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం 5.20గంటలకు అరెస్టు చేసినట్టు వెల్లడించారు. అరెస్టుకు గల కారణాలను వివరిస్తూ 14 పేజీల మెమో ఇచ్చారు. కవితతో పాటు ఆమె భర్త అనిల్‌కు కూడా సమాచారం ఇచ్చామని, మనీలాండరింగ్ చట్టం సెక్షన్ 3 కింద కవిత నేరానికి పాల్పడ్డారని ఈడీ వెల్లడించింది.

వివరాలు 2లో..

చిలకలూరిపేటలో నేడు బీజేపీ-టీడీపీ-జనసేన కూటమి తొలి సభ

హాజరవుతున్న ప్రధాని మోదీ

వివరాలు 2లో..

రాజకీయ పునరావాస కేంద్రంగా ఏపీపీఎస్సీ: చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

జరగలేదని కోర్టుకు చెప్పారు. జరిగిందనడానికి ఆధారాలు ఇస్తున్నాం. మాన్యువల్ వాల్యుయేషన్‌కు వచ్చిన వారి కోసం రూ.20 లక్షలు ఖర్చు పెట్టారు. ఆవాస రిసార్ట్‌కు ఈ మొత్తం చెల్లించినట్లు బిల్లులు ఉన్నాయి. స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతకు కర్నూలు నుంచి కానిస్టేబుళ్లను తీసుకొచ్చారు. క్షమించరాని నేరం చేసిన దుర్మార్గుల్ని ఏం చేసినా తప్పులేదు. నిరుద్యోగ యువత పట్ల క్రూర మృగాలకంటే ఘోరంగా వ్యవహరించారు.

నిరుద్యోగులకు వెలుగులు పంచాల్సిన ఏపీపీఎస్సీ చీకట్లు నింపింది. ఫిబ్రవరి 2022లో గ్రూప్-1 ఫలితాలు విడుదల చేస్తామనలేదా? ఈమేరకు సొంత పత్రిక సాక్షిలో కూడా కథనాలు రాసింది నిజం కాదా? ఏపీపీఎస్సీ కార్యదర్శిగా వ్యవహరించిన సీతారామాంజనేయులు అక్రమాల్లో భాగస్వామి. మూల్యాంకనం ప్రక్రియలో బరితెగించి కోర్టును కూడా తప్పుదోవ పట్టించాలని చూశారు. తాడేపల్లి ప్యాలెస్ పెద్దలకు కావాల్సిన అభ్యర్థుల కోసం అక్రమాలకు పాల్పడ్డారు. అందుకు తగ్గట్టుగా చైర్మన్ స్థాయిలో గౌతమ్ సవాంగ్ సహకరించారు. ఇన్ని అక్రమాలకు తావిచ్చిన ఆయన ఐపీఎస్‌కు అనర్హుడు." అని చంద్రబాబు విమర్శించారు.

జగనన్నా.. అద్దం ముందు నిల్చొని ప్రశ్నించుకోండి..

షర్మిల తీవ్ర వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)

వాళ్లకు శిక్ష పడలేదు. చివరి క్షణం వరకు చిన్నాన్న వైకాపా కోసమే పనిచేశారు. సాక్షిలో పైన వైఎస్ ఫొటో.. కింద ఆయన తమ్ముడి వ్యక్తిత్వ హననం. జగనన్నా.. అద్దం ముందు నిల్చొని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. మీ మనస్సాక్షి ఏం చెబుతుందో వినండి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన తోబుట్టువుల కోసం ఏం చేశారో మీకు తెలియదా?ఆయన వారసుడిగా మీరేం చేశారు?" అని షర్మిల నిలదీశారు.

నేడు లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్..

(మొదటిపేజీ తరువాయి)

దీంతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకోసం ఇటీవల దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యటించిన ఈసీ.. స్థానిక రాజకీయ పార్టీలు, క్షేత్రస్థాయిలో అధికారులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. అనంతరం షెడ్యూల్‌ను సిద్ధం చేసింది. గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్-మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది.

ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసిన ఈడీ

(మొదటిపేజీ తరువాయి)

శంషాబాద్ ఎయిర్ పోర్టుకు తరలిస్తుండగా.. కవిత భారాస శ్రేణులకు అభివాదం చేశారు. ఇలాంటి అణచివేతలు ఎన్ని జరిగినా పోరాడుతామన్నారు. పార్టీ శ్రేణులు బలంగా మనోధైర్యంతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. కక్షసాధింపులను చట్టంపై నమ్మకంతో ఎదుర్కొంటామన్నారు.

కవిత నివాసం వద్ద ఉద్రిక్తత..

కవిత నివాసం వద్దకు భారాస కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కేంద్ర ప్రభుత్వం, ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కవితను ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పలేదని భారాస లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ తెలిపారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా, ఎన్నికల ముందు అరెస్టులు ఏంటని ప్రశ్నించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటించారు. అరెస్టు విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పలువురు భారాస నేతలు కవిత నివాసం వద్దకు చేరుకున్నారు.

చిలకలూరిపేటలో నేడు బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి తొలి సభ

చిలకలూరి పేట విశ్వం వాయిస్

ఏపీలో బీజేపీ-టీడీపీ-జనసేన పార్టీల కూటమి ఈ నెల 17న చిలకలూరిపేట మండలం బొప్పూడి వద్ద ప్రజాగళం పేరిట భారీ బహిరంగ సభ నిర్వహిస్తోంది. మూడు పార్టీలు కూటమిగా ఏర్పడ్డాక నిర్వహిస్తున్న ఈ తొలి సభకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్నారు. ఈ సభకు హాజరయ్యేందుకు మోదీ షెడ్యూల్ ఖరారైంది. రేపు సాయంత్రం 4.10 గంటలకు ప్రధాని విజయవాడ రానున్నారు. గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి హెలికాప్టర్ లో బొప్పూడి చేరుకుంటారు. హెలీప్యాడ్ నుంచి రోడ్డు మార్గం ద్వారా ఆయన సభా వేదిక వద్దకు చేరుకోనున్నారు. ఈ ప్రజాగళం సభలో మోదీ సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు పాల్గొంటారు. సాయంత్రం 6.10 గంటలకు హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. సాయంత్రం 6.55 గంటలకు తిరిగి గన్నవరం ఎయిర్ పోర్టుకు రానున్నారు. అదే రోజు రాత్రి 7 గంటలకు హైదరాబాద్ బయలుదేరనున్నారు.

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గజ్జల వెంకట లక్ష్మి

అమరావతి విశ్వం వాయిస్ న్యూస్ : మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గజ్జల వెంకట లక్ష్మిని నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకూ ఛైర్‌పర్సన్‌గా ఉన్న వాసిరెడ్డి పద్మ ఇటీవల రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆమె పదవీకాలం ఇంకా ఉన్నప్పటికీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలుగా సీటు ఇవ్వకపోవడంతో కొంత అసహనానికి గురయ్యారనే వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇటీవల రాజీనామా సమర్పించారు. దీంతో గజ్జల వెంకట లక్ష్మిని ఛైర్‌పర్సన్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

వైఎస్ఆర్ సీపీలోకి ముద్రగడ ఎంట్రీ..

(మొదటిపేజీ తరువాయి)

మీద వ్యతిరేకత మరింత ముదిరింది. అయితే మొదటి నుంచి అన్ని వర్గాల నేతలకు, ప్రజలకు వైఎస్ఆర్ సీపీ సమ ప్రాధాన్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. అంతేకాదు రాష్ట్రంలోని కాపులకు వైఎస్ఆర్ సీపీ, సీఎం వైఎస్ జగన్ వెన్నుదన్నుగా నిలిచారు. కాగా ఉభయగోదావరి జిల్లాలో కాపులు అధికంగా ఉన్నారు. ఉమ్మడి జిల్లాలోని దాదాపు 34 స్థానాల్లో కాపుల ప్రాబల్యం ఎక్కువగా ఉండగా.. ప్రస్తుతం ముద్రగడ చేరికతో వైఎస్ఆర్ సీపీకి మరింత బలం చేకూరింది. పాదయాత్ర సమయంలోనే కాపులకు రిజర్వేషన్ ఇవ్వడం సాంకేతికంగా సాధ్యం కాదని చెప్పినప్పటికీ..సీఎం వైఎస్ కాపు సామాజికవర్గంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి ' కాపు నేస్తం' పథకం ద్వారా చేయూత ఇచ్చారు. అంతేకాదు రెండు ఎంపీ స్థానాలతో పాటు 19 అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలను కాపు అభ్యర్థులకు కేటాయించారు సీఎం వైఎస్ జగన్..కాపు నేస్తం ద్వారా మహిళలకు సైతం ఆర్థికసాయం చేసి అండగా నిలిచారు. అయితే కాపు నేతలుగా ఉన్న హరిరామ జోగయ్య, ముద్రగడ వంటి నేతలను జనసేనలోకి వెళ్లకుండా అడ్డుకున్నది చంద్రబాబేనని ప్రజలు భావిస్తున్నారు. కేవలం తన కుట్రలు బయటపడతాయనే వీరి చేరికను అడ్డుకున్నారని తెలుస్తోంది. అయితే ప్రస్తుతం కాపులకు ప్రాధాన్యత ఇస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ముద్రగడ చేరికతో పార్టీకి బలం పెరిగిందని చెప్పుకోవచ్చు. రాష్ట్రంలో కాపు సామాజిక వర్గానికి ప్రయోజనాలు చేకూరాలంటే కేవలం వైఎస్ఆర్ సీపీతోనే సాధ్యమని స్పష్టం అవుతోంది.

వచ్చే ఎన్నికలలో వైసిపి గెలుపు ఖాయం...

మండపేట నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు...

రాయవరం, విశ్వం వాయిన్ న్యూస్ : ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. మండలంలో వెదురుపాక గ్రామంలో శుక్రవారం వైఎస్ఆర్ చేయూత, వైయస్సార్ ఆసరా చెక్కులు, జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ మల్లిడి సూరారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండపేట నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పాల్గొని మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో వైసిపి గెలుపు ఖాయం అన్నారు. మేనిఫెస్టోని పవిత్ర గ్రంథం గా భావించే ముఖ్య మంత్రి జగన్ 2019 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో 99% నెరవేర్చారని తెలియజేశారు. అమ్మ ఒడి, ఆసరా, చేయూత, కాపు నేస్తం, సున్నా వడ్డీ, ఒంటరి మహిళ పెన్షన్, వితంతు పింఛన్, మహిళల పేరిట జగనన్న కాలనీలో వంటి ఎన్నో వినూత సంక్షేమ పథకాల ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు విశేష కృషి చేస్తున్న సీఎం జగన్ కే మరల అధికారం ఇవ్వాలని ఎమ్మెల్సీ కోరారు. మూడు దఫాలుగా ఎమ్మెల్యే పదవిలో ఉన్న వేగుళ్ల జోగేశ్వరరావు డబ్బులు పంపిణీ చేసే గెలిచాడని తోట ఆరోపించారు. ఎన్నికలలో గెలిచిన తర్వాత ప్రజా సమస్యలు పట్టించుకోని వేగుళ్లకు ఏప్రిల్ నెలలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో తమ ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని వాటర్ లకు విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న మహిళా శక్తి సంఘాలకు నాలుగో విడత 112 సంఘాలకు 98 లక్షల 08వేలు 954 రూపాయల ఆసరా చెక్కులను, 273 మందికి చేయూత పథకం కింద 51 లక్షల 18 వేల 750 రూపాయల చెక్కులను, 194 జగన్నన ఇళ్ళ పట్టాలు లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నల్లమిల్లి మంగతాయారు వెంకటరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, తాసిల్దార్ ఆర్వి కృష్ణారావు, ఆర్ ఐ పంపన రామారావు, వెలుగు ఏపీఎం షేక్ నాజర్, యు పి ఆర్ డి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఏ గోవిందరాజులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, వివో ఏలు తదితరులు ఉన్నారు.

నేడు వైజాగ్ కాంగ్రెస్ సభకు తెలంగాణ సీఎం రేవంత్

విశాఖపట్నం:- విశ్వంవాయిస్

ఏపీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రేపు విశాఖపట్నంలో జరగనున్న న్యాయ సాధన సభకు తెలంగాణ సీఎం రేవంత్ హాజరుకానున్నారు. బహిరంగ సభలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ డిక్లరేషన్‌ను ప్రకటించనున్నారు. ఆయనతో పాటు ఏపీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మాణిక్కం ఠాగూర్, ఏపీసీసీ చీఫ్ షర్మిల ఈ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. రేవంత్ సీఎం అయ్యాక ఏపీకి వెళ్లడం ఇదే తొలిసారి. రేవంత్ వైసీపీ, టీడీపీ, బీజేపీలను లక్ష్యంగా చేసుకుని ప్రసంగిస్తారని తెలిసింది. ఈ బహిరంగ సభలో జాతీయ కాంగ్రెస్ నేతలతో పాటు ఏపీ, తెలంగాణ నేతలు కూడా పాల్గొననున్నారు. ఈ సందర్భంగానే కాంగ్రెస్ ఏపీ మ్యానిఫేస్టోను విడుదల చేసే అవకాశముంది.

పీసీసీ మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు నేతృత్వంలో ఏపీ కాంగ్రెస్ సీనియర్ నేతలు మైదానాన్ని పరిశీలించారు. ఈ సమావేశానికి 70 వేల మంది హాజరవుతారని ఆశిస్తున్నామని, ఈ ప్రాంతానికి కీలకమైన వీఎస్పీ ప్రైవేటీకరణను వ్యతిరేకించడమే దీని ప్రధాన ఉద్దేశమని చెప్పారు. విశాఖ సమావేశం తర్వాత కాంగ్రెస్ తన తదుపరి సమావేశాన్ని గుంటూరులో నిర్వహించబోతోంది, అక్కడ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ సమావేశంలో ఏపీ రాజధానిగా అమరావతిపై కాంగ్రెస్ తన వైఖరిని వెల్లడించనుంది.

సంయుక్త ఎన్నికల శంఖారావం సభను విజయవంతం చేయాలి

మండపేట నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకుడు, లొల్ల గ్రామ సర్పంచ్ చాట్రాది జానకి రాంబాబు..

రాయవరం, విశ్వం వాయిన్ న్యూస్: చిలకలూరిపేట సభను విజయవంతం చేయాలని మండపేట నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకుడు, లొల్ల గ్రామ సర్పంచ్ చాట్రాది జానకి రాంబాబు కోరారు. చిలకలూరిపేటలో ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న బిజెపి టిడిపి జనసేన పార్టీల సంయుక్త ఎన్నికల శంఖారావం సభను విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటికే ప్రధానమంత్రి కార్యాలయం మోదీ పర్యటనపై నిర్ణయం తీసుకుందన్నారు. అలాగే ఈ సభకు సంబంధించి బిజెపి టిడిపి టిడిపి జనసేన నాయకులతో కూడిన కమిటీని నియమించిందన్నారు. పది సంవత్సరాల తర్వాత నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు చిలకలూరిపేట సమీపంలోని బొప్పిడి వద్ద జరిగే బహిరంగ సభలో ఒకే వేదికపై నుండి ఎన్నికల శంఖారావం పూరించి , పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి సభను విజయవంతం చేసేందుకు మూడు పార్టీల నేతలు కృషి చేయాలని రాంబాబు కోరారు.

ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలవాలి

డాక్టర్ చప్పిడి

కాకినాడరూరల్, విశ్వంవాయిస్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పాలనలో లెక్కలేనన్ని నేరాలు ఘోరాలు జరిగాయని, నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగన్ రెడ్డి ప్రతి కుటుంబం మీద ఎనిమిది లక్షల భారం వేయడం జరిగిందని మనకు తెలియకుండానే మన మీద అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో నాసిరకం మద్యంతో 30 లక్షల మంది ఆరోగ్యాన్ని నాశనం చేసిన ఈ జగన్ రెడ్డిని రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ క్షమించరని తెలియజేశారు, అంతేకాకుండా తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచి 64 వేల కోట్ల భారం ప్రజలపై వేశాడని నవరత్నాల పేరుతో నవమోసాలు చేశారని అక్రమాలకు కాదేది అనర్హం అనే రీతిలో భూముల, ఇసుక, మద్యం, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం వంటి అక్రమ మార్గాల ద్వారా సంపాదనే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ ఐదు సంవత్సరాల్లో ఒక్క జాబు కూడా తీయకుండా యువతను అధోగతి పాలు చేసిన ఘనత ఈ జగన్మోహన్ రెడ్డిదని, అంతేకాకుండా కార్మికుల నడ్డి విరిచి ఉచితాల పేరుతో ఇచ్చేది గోరంత అధిక పన్నుల వసూలతో తీసుకునేది కొండంతగా ఈ రాష్ట్ర పరిపాలన సాగుతుందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలను అధిక మెజారిటీతో గెలిపించి ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి వ్యక్తికి ఉందని మన రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించగల అనుభవమున్న నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ని అధిక మెజారిటీతో గెలిపించి మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేయాలని విన్నవించారు.

తిరుపతిలో హాట్ రాజకీయాలు..!

తిరుపతి జిల్లా తిరుపతి నియోజకవర్గంలో రోజురోజుకీ రాజకీయ వాతావరణం హీటెక్కుతోంది. వైసీపీ అభ్యర్థిని ప్రకటించి దూసుకుపోతోంది. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికార పార్టీ భూమున కరుణాకర్ రెడ్డి తనయుడు అభినయ్ రెడ్డి పేరును ఖరారు చేస్తూ అభ్యర్థిత్వాన్ని ప్రకటించింది. మొదట విడుదల చేసిన జాబితాలో టిడిపి కేవలం 7 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించి వారి పేర్లను కూడా ఖరారు చేసింది. జనసేనకు తిరుపతి సీటు కేటాయించాల్సి రావడంతో, అభ్యర్థిపై జనసేన- టీడీపీ డైలమాలో ఉన్నాయి.

తిరుపతి విశ్వం వాయిస్ న్యూస్ :

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇటు టిడిపి అటు జనసేన, తాజాగా బీజేపీ కూటమి సీట్ల పంపిణీలో భాగంగా తిరుపతి సీటును జనసేన కు కేటాయించాలని నిర్ణయించుకుంది. ఈ నేపథ్యంలో తిరుపతికి చెందిన పార్లమెంట్ ఇన్చార్జి నరసింహ యాదవ్ అదే విధంగా మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మను టీడీపీ అధిష్టానం పిలిపించి తిరుపతి టికెట్ ను కూటమిలో భాగంగా జనసేనకు ఇచ్చేలా నిర్ణయం తీసుకు న్నట్టు ఏపీ టిడిపి నాయకుడు అచ్చన్నాయుడు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మను జనసేన తీర్థం పుచ్చుకోవాల్సిందిగా సూచించినట్టు సమాచారం. టిడిపికి, పార్టీ సభ్యత్వా నికి రాజీనామా చేసి సుగుణమ్మ త్వరలో జనసేన తీర్థం పుచ్చుకోనున్నట్టు తెలుస్తోంది.

తిరుపతి నగరంలో జనసేన అభ్యర్థిత్వంపై పలు వ్యాఖ్యలు వినపస్తున్నాయి. చిత్తూరు ఉమ్మడి జిల్లాలో జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ నిత్యం వార్తల్లో ఉంటున్నారు. మరోవైపు చిరంజీవి స్థాపించి కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసిన ప్రజారాజ్యం పార్టీ తరపున ప్రచారం చేసిన విజయ్ కుమార్, టిడిపి నుంచి కోడూరు బాలసుబ్రమణ్యం, జేబీ శ్రీనివాసులు వంటి ఎవరి పేర్లనూ కూటమి పరిశీలిం చలేదు. గత ఎన్నికల్లో కేవలం 825 ఓట్లతో పరాజయం పాలైన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పేరు తెరమీదకి వచ్చింది. అయితే బలిజ ఓటర్లు ఎక్కువగా ఉన్న తిరుపతి మహానగరంలో సుగుణమ్మకు జనసేన పార్టీ తరపున టికెట్టు మంజూరు అయ్యేటట్లు స్పష్టమవుతోంది.

మొదటి నుంచి సుగుణమ్మ టిడిపి తరపున ఎమ్మెల్యేగా నిలబడి గెలిచి నగర ప్రజలకు సేవలం దించారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమిపాలైనా సుగుణమ్మ ఏ మాత్రం వెనుకడుగు వేయ కుండా టిడిపి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వచ్చారు. ఇప్పుడు సుగుణమ్మ టిడిపికి గుడ్ బై చెప్పి జనసేన తీర్థం పుచ్చుకొని 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి తరపున జనసేన నుంచి తిరుపతి బరిలో నిలువనున్నారు. నగర ప్రజలు కూటమిలో భాగంగా సుగుణమ్మ అభ్యర్థిత్వం వైపు మొగ్గుచూ పుతారా.. అధికార పార్టీ ప్రకటించిన భూమన అభినయ్ రెడ్డి అభ్యర్థిత్వం వైపు మొగ్గ చూపను న్నారా.. అన్నది సస్పెన్స్. ఎన్నికల నాటికి ఏ మార్పులు జరుగుతాయో.. టీడీపీ రెండో జాబితా ప్రకటన అనంతరం తేటతెల్లం కానుంది.

ఎడిటర్ వాయిస్

బైడెనోమిక్స్ బండారం!

%విఫల రాజకీయ నేతలు ప్రపంచమంతటా అనుసరించే పద్ధతి ఒక్కటే. ఒకరిని చూసి ఒకరు నినాదాలను కాపీకొడుతుంటారు. గతంలో అమెరికాలో రోనాల్డ్ రీగన్ అనుసరించిన విధానాలకు రీగనోమిక్స్ అని పేరు పెట్టారు.

ఇప్పుడు బైడెనోమిక్స్ అంటున్నారు. మన దేశంలో మోడినోమిక్స్ గురించి తెలిసిందే.ఎవరు ఏ పేరు పెట్టుకున్నా పూసల్లో దారంలా కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాలే తప్ప మరొకటి కాదు. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయంటూ చెప్పినచోట చూస్తే చిన్న నీటి కుంటకూడా కనిపించదు. గతంలో దేశం వెలిగిపోతోందని వాజ్పాయి చెబితే ఇప్పుడు వికసిత భారత్ అంటూ నరేంద్రమోడీ ఊరూరా తిరుగుతున్నారు. అమెరికాలో ఈ ఏడాది నవంబరులో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే డెమోక్రటిక్ పార్టీ తరఫున జో బైడెన్, రిపబ్లికన్ల అభ్యర్థిగా డోనాల్డ్ ట్రంప్ ఖరారైనట్లు వార్తలు.ఇద్దరూ రెండోసారి గెలిచేందుకు పోటీ పడుతున్నారు. ట్రంప్ అమెరికాకే అగ్రతాంబూలం అంటుంటే మరోసారి అమెరికాలో సూర్యోదయం అని జోబైడెన్ ఓటర్లను ఆకట్టుకునేందుకు చూస్తున్నారు. పదేండ్ల తరువాత నరేంద్రమోడీ గ్యారంటీలంటూ టీవీలు, ఇతర మాధ్యమాల్లో ఊదరగొడుతున్నారు. బైడెన్ కోసం రూపొందించిన ఒక నిమిషపు ప్రచార ప్రకటన ' అమెరికాలో మరోసారి సూర్యోదయం, దేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా నేడు పురుషులు, మహిళలు పనులకు వెళుతున్నారు. ఒక చిన్న పట్టణంలో ఐదున్నరవేల మంది వివాహం చేసుకోబోతున్నారు. గతేడాదితో పోలిస్తే ద్రవ్యోల్బణం ఇప్పుడు సగమే ఉంది, ప్రగాఢ విశ్వాసంతో భవిష్యత్ను మనం చూడవచ్చు' అని దానిలో ఊదరగొట్టారు. అది నిజమా?

జో బైడెన్ ఎన్నికైనపుడు అమెరికా 'దౌర్భాగ్యం లేదా దుర్దశ లేదా యాతన రెండవ సూచిక 17.65శాతం' గా ఉంది. ఇప్పుడు రెండోసారి ఓట్లడుగుతున్నపుడు 23శాతం ఉందని, జనం పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయానికి 24శాతానికి పెరగవచ్చని బ్లూమ్బెర్గ్ ఎకనమిక్స్ తాజాగా ప్రకటించింది.దీని అర్థం ఏమిటంటే సగటు అమెరికన్ పౌరుడి జేబులు ఖాళీ అవుతున్నాయి. నిజవేతనాలు పెరగటం లేదు, ద్రవ్యోల్బణం కారణంగా కొనుగోలు శక్తి తగ్గిపోతున్నది. బైడెన్ కంటే ముందు నాలుగేండ్లలో నిజ వేతనాలు 2.8శాతం పెరిగితే మూడేండ్ల బైడెన్ ఏలుబడిలో పెరిగింది కేవలం 0.76శాతమే. అంటే పరిస్థితి దిగజారిందని దౌర్భాగ్య సూచిక నిర్ధారించినట్లే కదా! ఇలాంటి స్థితిలో ఓటర్లు ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది. బహుశా ఈ వైఫల్యాన్ని పసిగట్టే మన నరేంద్రమోడీ గారి జిగినీ దోస్తు డోనాల్డ్ ట్రంప్ తిరిగి అధికారానికి వస్తాననే ధీమాను వెల్లడిస్తున్నాడేమో.ప్రపంచంలో అత్యంత పటిష్టమైన ఆర్థిక వ్యవస్థ కలిగినదిగా, ఇటీవలి దశాబ్దాలలో అత్యంత బలీయమైనదిగా బైడెన్ ప్రచారం చేసుకుంటున్న అమెరికాలో అంతా బాగుంటే జనాల పరిస్థితి ఎందుకు దిగజారుతున్నట్లు? నిజవేతనాలు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెరగక పోవటం, 2022లో మధ్యతరగతి ఆదాయ కుటుంబాలపై 20 నుంచి 30శాతం పన్నులు పెంచటం, కార్పొరేట్ల మీద పెంచిన పన్నుల్లో 70శాతం భారాన్ని కార్మికులే భరించాల్సి వచ్చిందని టాక్స్ పాలసీ సెంటర్, టాక్స్ ఫౌండేషన్ సంస్థల అధ్యయనంలో తేలింది.

సర్వరోగ నివారిణి జిందా తిలిస్మాత్ అన్నట్లుగా జన జీవితాలు దుర్భరం కావటానికి ద్రవ్యోల్బణమే కారణమని ప్రభుత్వం, దాని సమర్థకులు నమ్మించేందుకు చూస్తారు. సాధారణ జన పరిస్థితి దిగజారుతున్నది తప్ప కార్పొరేట్లకు ఎలాంటి ఇబ్బంది లేదు. అంటే ప్రజావ్యతిరేక విధానాల ఫలితంగా ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల, నిజవేతనాల స్తంభన తప్ప మరొకటి కాదు. బైడెనోమిక్స్ ట్రంపోనోమిక్స్ పేరు ఏదైనా అమెరికా పౌరుల పరిస్థితి దిగజారుతున్నది.శ్రామిక శక్తి భాగస్వామ్యం, ఉపాధి 2019 స్థాయికంటే తక్కువగా ఉంది. ఏటా రెండులక్షల కోట్ల డాలర్ల ప్రభుత్వ లోటు, 34లక్షల కోట్ల డాలర్ల అప్పు ఉంది.2021-23 మధ్య వినిమయ ధరల ద్రవ్యోల్బణం 17.6శాతం కాగా ఆహార 33.7, గృహవసతి 18.8, ఇంధనం 32.8, ఒకసారి కొన్న తరువాత తిరిగి వెనక్కు తీసుకోని వస్తువుల ద్రవ్యోల్బణం 30శాతం ఉన్న తరువాత నిజవేతనాల్లో సగటున 0.7శాతం పెరిగితే జనాలు విషాదంతో నవ్వుకోవటం తప్ప మరొకటి కాదు. ఈ వైఫల్యాలకు తోడు అంతర్జాతీయంగా ఉక్రెయిన్ సంక్షోభం, గాజాలో ఇజ్రాయిల్ ఊచకోతల పట్ల అనుసరిస్తున్న వైఖరి మీద జనాల్లో వ్యతిరేకత పెరుగుతోంది. అందుకే వారి ఆగ్రహాన్ని పక్కదారి పట్టించేందుకు ఇజ్రాయిల్ మీద విమర్శలు చేసినా, రష్యాను వెనక్కు కొడతామని ప్రగల్భాలు పలుకుతున్నా ప్రయోజనం కనిపించటం లేదు. అందుకే ఎన్నికల ముందు జో బైడెన్ ఇంటా బయటా తీవ్ర వ్యతిరేకత, విమర్శలను ఎదుర్కొంటున్నారు.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

టిడ్కో గృహాల విషయంలోనూ టీడీపీ నిర్లక్ష్యమే

- కేంద్రం శాంక్షన్ చేసిన నిధులను చంద్రబాబు మళ్ళించేశారు
- సీఎం జగన్ వేల కోట్లు వెచ్చించి పూర్తి చేశారు
- రాజమండ్రి రూరల్ నామవరం, బొమ్మూరులో లబ్ధిదారులకు టిడ్కో గృహాలు పంపిణీ చేసిన ఎంపీ భరత్

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:
పేదలకు 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన' (పీఎంఏవై) కింద టిడ్కో గృహాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే, ఆ నిధులను కూడా చంద్రబాబు దారి మళ్ళించడం వల్ల పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి మార్గాని భరత్ రామ్ అన్నారు. శుక్రవారం రాజమండ్రి రూరల్ నామవరం, బొమ్మూరు గ్రామాలలో లబ్ధిదారులకు టిడ్కో గృహాలను ఎంపీ భరత్ అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు చేసిన నిర్వాకం వల్ల టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందజేయడంలో తీవ్ర జాప్యం జరిగిందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా టిడ్కో గృహాలు పూర్తి స్థాయిలో

నిర్మించేందుకు వేల కోట్లు వెచ్చించారని తెలిపారు. గత టీడీపీ నాయకులు లబ్ధిదారులకు స్థలాలు చూపించి ఇక్కడే మీకు టిడ్కో గృహాలు వస్తాయని భ్రమింపజేసి..ఒక్కో లబ్ధిదారుడు నుంచి రూ.50 వేల నుండి లక్ష రూపాయలు వరకూ వసూలు చేసి స్వాహా చేశారన్నారు. టిడ్కో గృహాలు పంపిణీ చేసే సమయంలో ఆ బాధితులు వచ్చి తమ వద్ద మొరపెట్టుకుంటుంటే అసలు విషయాలు బయటకు వస్తున్నాయని చెప్పారు. టిడ్కో గృహాలు ఇవ్వడంతో మా పని పూర్తి కాలేదని, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. అలాగే పేదలకు ఇళ్ళ స్థలాలను ఒక్క రోజే 25 వేలమందికి అందజేశామని, ఇది నిజంగా రికార్డు అన్నారు. ఎన్నికలకు వెళ్ళేలోపు ఇళ్ళ స్థలాలు అందజేస్తానని 'హామీ పత్రాలిచ్చిన లబ్ధిదారులకు' మాటిచ్చానని, ఆ మాట కోసం తాడేపల్లి సీఎంఓలో మూడు నాలుగు రోజులు అదే పనిగా ప్రయత్నించి, సీఎం జగనన్న సహకారంతో సాధించానని చెప్పారు రాజమండ్రి చరిత్రలో ఒకే రోజు ఇన్ని వేల మందికి ఇళ్ళ పట్టాలివ్వడం ఇదే మొదటిసారని అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో కేవలం లబ్ధిదారులకు ఇచ్చింది అంతా కలిపి నాలుగైదు వేలు ఉండొచ్చునని అన్నారు. అది కూడా లబ్ధిదారుల వద్ద జన్మభూమి కమిటీలు, నేతలూ డబ్బులు వసూలు చేసి ఇచ్చారని ఆరోపించారు. తాము పంపిణీ చేసిన ఇళ్ళ పట్టాల లబ్ధిదారుల వద్ద నుండి ఒక్క రూపాయి కూడా ఎవరి వద్దా

వసూలు చేయలేదన్నారు. అదీ మా నిబద్ధత, అంకితభావం అన్నారు. నామవరంలో 1104 టిడ్కో గృహాలు, బొమ్మూరులో 1200 టిడ్కో గృహాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేవుని దయవల్ల, మీ అందరి ఆశీస్సులు వల్ల రేపు జరగబోయే ఎన్నికలలో సీఎంగా జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేగా నేనూ గెలిస్తే మీ ఇంటి పెద్ద కొడుకునై మరింత సేవ చేస్తాను అన్నారు. రాజమండ్రి నగరాన్ని విశ్వ నగరంగా మారుస్తానని అన్నారు. ఈ కార్యక్రమాలలో రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, నగర వైసీపీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, ఏడీసీ సత్యవేణి తదితరులు పాల్గొన్నారు

యువత భవిష్యత్‌తో ఆటలు సరికాదు..

మలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్
- ఏపీపీఎస్సీలో కుంభకోణంపై టీడీపీ అమలాపురం పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ బాలయోగి ఆగ్రహం
- నిందితులపై చర్యలు తీసుకోవడంతో పాటు సీఎం జగన్ రాజీనామా చేయాలని డిమాండ్
- రానున్న టీడీపీ-జనసేన-బీజేపీ ప్రభుత్వంలో అభ్యర్థులను ఆదుకుంటామని భరోసా

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో అక్రమాలపై తెలుగుదేశం పార్టీ అమలాపురం పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ బాలయోగి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉజ్వలమైన భవిష్యత్ దిశగా ఏళ్ల తరబడి సాధన చేసిన యువత భవిష్యత్ తో వైసీపీ ప్రభుత్వం ఆటలాడటం సరికాదన్నారు. ఏపీపీఎస్సీలో అక్రమాలపై స్పందించిన ఆయన.. ఈమేరకు స్థానిక కార్యాలయం నుంచి శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. లక్షలాది మంది పేద, మధ్య తరగతికి చెందిన యువత గ్రూప్స్ ఉద్యోగాలకు సాధన చేస్తుంటారని తెలిపారు. దీనికి అనుగుణంగా 2018లో 162 గ్రూప్ - 1 పోస్టుల భర్తీకి అప్పటి టీడీపీ ప్రభుత్వం నోటిఫికేషన్

జారీ చేసిందని గుర్తు చేశారు.

వైసీపీ ప్రభుత్వం రాకతోనే అవకతవకలు

2019 సార్వత్రిక ఎన్నికల కోడ్ రావడంతో గ్రూప్ - 1 ఎంపిక ప్రక్రియ నిలిచిపోయిందని హరీష్ బాలయోగి తెలిపారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పరీక్షలు నిర్వహించిందన్నారు. అయితే అప్పటి వరకు ఉన్న మాన్యువల్ మూల్యాంకన స్థానంలో.. ఆన్ లైన్ విధానాన్ని తీసుకొచ్చి, అక్రమాలకు తెరదీసిందని విమర్శించారు. సంతలో పశువులను కొన్నట్లు ఉన్నత ఉద్యోగాలను రూ.కోట్లకు అమ్ముకొని.. రాష్ట్రం పరువును గంగలో కలిపిందని ధ్వజమెత్తారు. హైకోర్టు తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వం అవినీతి మరోసారి బట్టబయలైందన్నారు. అయితే వైసీపీ పెద్దల ధన దాహానికి రాష్ట్రంలోని పేద యువత బలై పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఏపీపీఎస్సీ కమీషనర్, ఇతర పెద్దలతో పాటు దీనికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే సీఎం జగన్ బేషరతుగా క్షమాపణ చెప్పడంతో పాటు రాజీనామా చేయాలని కోరారు. గ్రూప్ - 1 అభ్యర్థులు అధైర్య పడవద్దని, వారందరికీ మేలు జరిగే విధంగా రానున్న టీడీపీ-జనసేన-బీజేపీ ప్రజా ప్రభుత్వంలో చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు.

ఉప్పులేని ఆహారం, 10 నిమిషాల నడక..

సంవత్సరంలో 23 కిలోలు తగ్గిన మహిళ!

బరువు తగ్గడానికి చికిత్స అవసరం లేదు . కానీ, నిబద్ధత, ఆసక్తి, విధేయత ఉంటే బరువు తగ్గడం కష్టం కాదు. ఇక్కడ ఒక మహిళ ప్రతిరోజూ కేవలం 10 నిమిషాలు నడవడం మరియు ఉప్పు లేని ఆహారం తినడం ద్వారా 1 సంవత్సరంలో 23 కిలోల బరువు తగ్గింది. ఇది మీకు ఎలా తెలుసు? బరువు తగ్గడం ఎలా అనే వివరాలు ఇక్కడ ఉన్నాయి. చాలా మందికి బరువు తగ్గడం పెద్ద విషయం కాదు. అయితే, కొంతమందికి ఇది అంత సులభం కాదు. కొంతమంది ఎంత ప్రయత్నించినా, శరీరంలావుకరిగించలేకపోయింది. ముఖ్యంగా థైరాయిడ్ మరియు పిసిఒడి వంటి ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్న వారికి బరువు తగ్గడం అంత తేలికైన పని కాదు. డైటింగ్ లేదా వర్కవుట్ లేకుండా కేవలం 1 సంవత్సరంలో 23 కిలోల బరువు తగ్గిన మహిళ కథ ఇక్కడ ఉంది. బరువు తగ్గాలనే ఆలోచన నా మనసులో లోతుగా ఉంది. అందుకే ఏడాదిలో 23 కిలోల బరువు తగ్గానని 30 ఏళ్ల అవంతిక శరణ్ చెప్పింది. ఏడాది క్రితం 90 కిలోల బరువున్న అవంతిక ఇప్పుడు 67 కిలోలకు పడిపోయింది. అవంతిక ఇప్పుడు మరింత యవ్వనంగా కనిపిస్తోంది. నా బరువు కారణంగా నాకు నమ్మకం తగ్గింది. బరువు తగ్గడం మరియు నా ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం నాకు చాలా అవసరం, ఆమె పేర్కొంది. "నేను ఎప్పుడూ ఆహార ప్రియురాలిని కాదు. అందుకే డైట్ పూర్తిగా మార్చుకున్నాక భరించడం కష్టంగా అనిపించలేదు. గ్లూటెన్ ఉన్న ఆహారాన్ని వీలైనంత వరకు తినడం మానుకోండి. సాధారణ పాలు తాగకుండా, బాదం పాలు తాగడం మొదలుపెట్టాను. చపాతీలు తినడం మానేశాను. నేను రెండు వారాలకు ఒకసారి మాత్రమే మల్టీగ్రెయిన్ బ్రెడ్ తినేవాడిని" అని అవంతిక తన బరువు తగ్గించే ప్రయాణం గురించి చెప్పింది. "వారానికి రెండు పూటలా ఉప్పు లేకుండా తినాలని నియమం పెట్టుకున్నాను. నేను థైరాయిడ్ రోగిని కాబట్టి నా శరీరంలో నీటి శాతం తక్కువగా ఉంటుంది. కాబట్టి, నేను వారానికి కనీసం 2 రోజులు రాత్రి భోజనంలో ఉప్పు తినకుండా ఉంటాను. నేను ఈ రోజు వరకు ఈ నియమానికి కట్టుబడి ఉన్నాను. ఇది నాకు చాలా లాభించింది," అని అతను చెప్పాడు. అవంతిక రోజూ 3.5 లీటర్ల నీటిని తీసుకుంటుంది. ఇంతకు ముందు నీళ్లు తాగడం కష్టంగా ఉండడంతో జీలకర్ర, మెంతికూర, సోంపు గింజలను ఉడకబెట్టి తయారు చేసిన 1 లీటర్ డిటాక్స్ వాటర్ తాగేవాడు. ఇప్పటికీ అదే పద్ధతిని కొనసాగిస్తున్నాడు. రోజుకు రెండుసార్లు గ్రీన్ టీ తాగాలి. మజ్జిగను రోజుకు ఒకసారి తీసుకుంటారు. రోజూ యోగా, ఏరోబిక్స్ చేసే అవంతిక భోజనం చేసిన తర్వాత 10 నిమిషాల పాటు నడవడం మర్చిపోదు. ఇది ఆమె బరువు తగ్గించే ప్రయాణంలో చాలా సహాయపడింది. మీరు సంపూర్ణంగా బరువు తగ్గాలనుకుంటే, 60% డైట్ మరియు 40% వర్కౌట్ నియమాన్ని అనుసరించండి అని అవంతిక చెప్పింది.

రోజ్ వాటర్ ఇంట్లోనే తయారుచేసుకొండిలా..

చర్మ సంరక్షణ చికిత్సలు మీ చర్మంపై తక్షణ ప్రభావాన్ని కలిగిస్తాయి. కానీ కొన్నిసార్లు అవి మీ చర్మాన్ని మెరిసేలా చేయడానికి బదులుగా చర్మాన్ని పాడు చేస్తాయి. అటువంటి పరిస్థితిలో చాలా మంది ఇంటి చిట్కాలు, ఇంట్లో లభించే పదార్థాలపైనే ఎక్కువగా ఆధారపడతారు. ఇంటి చిట్కాల విషయంలో రోజ్ వాటర్ చర్మ సంరక్షణ ఉత్పత్తిలో ముందుగా వాడుతుంటారు. ఇది చర్మానికి గులాబీ రంగును ఇస్తుంది. ఇంట్లో తయారుచేసుకునే రోజ్ వాటర్ చర్మానికి చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. ఇది మీ చర్మాన్ని మెయింటైన్ చేయడమే కాకుండా చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. ఇది అనేక చర్మ సంబంధిత సమస్యలను తొలగిస్తుంది. అంతేకాకుండా చర్మాన్ని యవ్వనంగా చేయడంలో రోజ్ వాటర్ బాగా పనిచేస్తుంది. రెగ్యులర్‌గా వాడితే ముఖం పైన ఉన్న మచ్చలు తగ్గి స్కిన్ టోన్ మెరుగ్గా మారుతుంది. చర్మంపై ఉన్న ముడుకి పోతుంది. స్కిన్ టోనర్‌గా కూడా ఉపయోగపడుతుంది. చర్మాన్ని ఇది హైడ్రేట్ చేస్తుంది. చర్మంలోని %ఫ్ష%్ బ్యాలెన్స్ నిర్వహించడానికి సహాయపడుతుంది.ప్రతి రోజూ రాత్రి పడుకునే ముందు దూదిని రోజ్ వాటర్‌లో ముంచి ముఖానికి అప్లై చేసుకుంటే చాలా మంచిది. ఇంట్లోనే రోజ్ వాటర్ తయారీ విధానం : ఇంట్లోనే రోజ్ వాటర్ తయారీ కోసంమన ఇంట్లో లభించే తాజా గులాబీ పూలు కొన్నింటిని తీసుకోవాలి. పూల నుంచి రేకులను విడదీసి ఒక చిన్న గిన్నెలో తీసుకోవాలి. అందులో నీళ్లు పోసి గులాబీ రేకులను కూడా వేయాలి. తక్కువ మంట మీద ఆ నీటిని వేడి చేయాలి. నీరు బాగా మరిగి ఆవిరి పడుతున్న క్రమంలో స్టవ్ కట్టేయాలి. గిన్నెపై మూత పెట్టి 20 నిమిషాలు అలా పక్కన పెట్టేసుకోవాలి. నీరు గది ఉష్ణోగ్రత వద్దకు వచ్చాక ఒక చిన్న సీసాలో స్టోర్ చేసుకుని ఫ్రిజ్లో నిల్వ చేయాలి. దీన్ని వారం రోజుల వరకు వాడుకోవచ్చు. దీనిని సహజంగా సేంద్రియ పద్ధతిలో తయారు చేసాము కాబట్టి, ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. అయితే, దీని కోసం తాజా మంచి స్మెల్ వచ్చే నాటు గులాబీలతో తయారు చేయాలి. ఈ రోజ్ వాటర్ చర్మానికి చాల మంచిది . ఇందులో యాంటీ ఆక్సిడెంట్ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉంటాయి. కావున ఇవి చర్మానికి తాజాదనాన్ని అందిస్తాయి. ఇది చర్మాన్ని మృదువుగా, మెరిసేలా చేస్తుంది. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి కాపాడి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి. ముడతలని కూడా తగ్గిస్తాయి. చర్మాన్ని యవ్వనంగా చేయడంలో రోజ్ వాటర్ బాగా పనిచేస్తుంది. ఈ విధంగా మనము ఎలాంటి పిసా ఖర్చు లేకుండా ఇంట్లోనే రోజ్ వాటర్ చేసుకొని వాడుకోవచ్చు. అంతేకాకుండా దీని వలన ఎలాంటి దుష్పరిమాణాలు రావు . మనము ఇంట్లో చేయడం వలన కెమికల్ ఎఫెక్ట్ ఏమి ఉండదు.

విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం 16
మార్చి 2024

04

www.viswam voice.com

ఈనెల 17 తారీకున చిలకలూరిపేట ఉమ్మడి భారీ బహిరంగ సభకు మోదీ..

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్

ప్రధాని మోదీ విచ్చేస్తున్న సభను విజయవంతం చేయాలి బిజెపి జిల్లా అధ్యక్షులు యళ్ళ దొరబాబు పిలుపు ఈ నెల 17న చిలకలూరిపేటలో జరగనున్న మూడు పార్టీలు- బీజేపీ,టిడీపి, జనసేన పార్టీల సంయుక్త సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొంటున్న సభను విజయవంతం చేయాలని పాలూరి కోరారు. నరేంద్ర మోదీ పర్యటనపై ఇప్పటికే ప్రధానమంత్రి కార్యాలయం నిర్ణయం తీసుకుంది. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలతో కూడిన కమిటీని నిన్న నియమించారు.ప్రధాని మోదీ ఈ నెల 17న రాష్ట్రంలో పర్యటించనున్నారు. చిలకలూరిపేట సమీపంలోని బొప్పిడిలో బీజేపీ-టీడీపీ-జనసేన సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎన్నికల శంఖారావం భారీ సభకు హాజరుకానున్నారు. 10 ఏళ్ల తర్వాత మోదీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఒకే వేదికపైకి జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో దశ దిశా నిర్దేశం చేయుటకు వస్తున్న అతిరథమహారథుల మహానాయకుల విచ్చేస్తున్నారు ఉమ్మడి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు మూడు పార్టీలకు చెందిన నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. కోనసీమజిల్లాలో ఉన్న నాయకులు,భూత్ కమిటీ, శక్తికేంద్రాలు సభ్యులు అభిమానులు తెలుగుదేశం-జనసేన-బిజేపీ ఉమ్మడి కుటుంబ సబ్యులు పాల్గొని విజయవంతం చేయాలనీ యళ్ళ దొరబాబు పిలుపునిచ్చారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీటీసీ రాజేశ్వరి:

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :

అల్లవరం మండలం తుమ్మలపల్లి గ్రామ పరిధిలో సావరంమెరక నందు 5లక్షలతో సీసీ రోడ్డు మరియు మెయిన్ సెంటర్ నందు 12లక్షల 70వేల రూపాయలతో సీసీ రోడ్డులకు ఎంపీటీసీ సభ్యురాలు పులుసుగంటి రాజేశ్వరి ప్రమోద్ శుక్రవారం శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీ ప్రెసిడెంట్ కాట్రు శాంతి కిరణ్ , మాజీ ఎంపీటీసీ పులుసుగంటి ప్రసాదరావు గారు, మాజీ సర్పంచ్ పందిరి సూర్యనారాయణ , మండల యూత్ ప్రెసిడెంట్ బళ్ల శ్యామ్ కుమార్ , కన్వీనర్లు మల్లాడి రాధా కృష్ణ, కాట్రు ఝాన్సి , పొలమూరి శ్రీనివాస్ , చెల్లి నాగేంద్ర మరియు గ్రామ పెద్దలు పాల్గొనటం జరిగింది.

ఏజెన్సీలోని తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు, పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు బియ్యం సకాలంలో సరఫరా చేయాలి

రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజీవమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్

సంబంధిత అధికారులను ఆదేశించారు, శుక్రవారం స్థానిక ఐటిడిఏ కార్యాలయ సమావేశపు హాలు నుండి తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సకాలంలో రేషన్ పంపిణీ, వివిధ ఆశ్రమ పాఠశాలలకు, మధ్యాహ్న భోజన పథకంనకు సంబంధించిన పాఠశాలలకు రేషన్ బియ్యం సరఫరా, అంగన్వాడీ కేంద్రాలకు సకాలంలో రేషన్ బియ్యం సకాలంలో సరఫరా చేయుటకు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తో, జిసిసి డిఎం, జిసిసి యస్ యం లతో, డివిజనల్ సివిల్ సప్లై అధికారితో, మండల విద్యాశాఖ అధికారులతో, అన్ని మండలాలకు సంబంధించిన తాసిల్దారులతో, డిప్యూటీ తాసిల్దార్లతో, అదేవిధంగా కొంతమంది అధికారులతో సమావేశం మరి కొంతమంది అధికారులతో ప్రాజెక్ట్ అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని మండలాలలో ప్రతి నెల ఒకటో తారీకు నుండి 17వ తారీకు వరకు తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఎండియు వాహనాల ద్వారా సకాలంలో రేషన్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

ఒక్కొక్క మండలంలో మండల స్థాయి స్టాక్ పాయింట్లు ఎన్ని ఉన్నవి అదేవిధంగా ఒక్కొక్క మండలానికి ఎన్ని మెట్రిక్ టన్నులు రేషన్ బియ్యం వచ్చుచున్నది ఆయన ఆరా తీశారు, ఒక్కొక్క మండలంలో ఎన్ని రేషన్ షాపులు ఉన్నవి అదేవిధంగా ఒక్కొక్క మండలంలో ఎన్ని తెల్ల రేషన్ కార్డులు ఉన్నవి ఇప్పటివరకు ఎంతమందికి రేషన్ సరపర చేసింది ఇంకా ఎన్ని మెట్రీ టన్నులు బియ్యం నిల్వ ఉన్నది ఎంత ఖర్చయింది ఆయన ఆరా తీశారు, గత నెలలో ఎన్ని టన్నులు రేషన్ బియ్యం వచ్చింది ఎంతమందికి సరఫరా చేసింది ఇంకా ఎంత రేషన్ ఉన్నది ఆయన ఆరా తీశారు, ఏజెన్సీలోని అన్ని ఆశ్రమ పాఠశాలలకు అదేవిధంగా మధ్యాహ్నం భోజనా పథకానికి సంబంధించిన పాఠశాలలు ఎన్ని ఉన్నవి ప్రతినెల ఎంత రేషన్ కావలసి ఉన్నది ఆయన ఆరా తీశారు, అదేవిధంగా ఒక్కొక్క మండలంలో ఎన్ని స్కూల్స్ ఉన్నవి ఆయన ఆరా తీశారు. ఎం డి యు వాహనదారులు సరిగా రేషన్ సప్లై చేయని యెడల అటువంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలని తాసిల్దారులను ఆయన ఆదేశించారు, ప్రతి నెల రేషన్ బియ్యం సరఫరాకు సంబంధించిన నివేదికలు ఎప్పటికప్పుడు సమర్పించాలని ఆయన అన్నారు, తాసిల్దారులు, సివిల్ సప్లై అధికారులు, జిసిసి అధికారులు, డిప్యూటీ తాసిల్దారులు కోఆర్డినేషన్ తో ప్రతి నెల ఆశ్రమ పాఠశాలలకు, మధ్యాహ్న భోజన పథక స్కూళ్లకు, అంగన్వాడి కేంద్రాలకు, తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సకాలంలో రేషన్ సరఫరా చేయాలని అదేవిధంగా ఏమైనా సమస్యలో ఉన్న ఎడల మా దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు, ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె. అబుసలాం, జిసిసి డిఎం జి. పార్వతీశ్వరరావు, డివిజనల్ సివిల్ సప్లై అధికారి సి. శ్రీహరి, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, తాసిల్దార్లు ఎ. కృష్ణ జ్యోతి, ఏవి. రమణ, ఎటీ డబ్ల్యూ ఓ. రామ తులసి, జిసిసి ఎస్ ఎం ముళ్ల. నాగ వెంకట రాజారెడ్డి, సిడిపిఓ సంధ్యారాణి,డిప్యూటీ తాసిల్దార్ రామకృష్ణ, అన్ని మండలాలకు సంబంధించిన తాసిల్దారులు డిప్యూటీ తాసిల్దార్లు మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు,

పేద గిరిజన కుటుంబానికి ఎకరం భూమి ఇవ్వాలి..

- కోనేరు రంగారావు కమిటీ సిఫారసు, రాజశేఖరెడ్డి ఉత్తర్వులు అమలు చేయాలి..
- ఆదివాసీ మహాసభ డిమాండ్

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:

కోనేరు రంగారావు తన సిఫార్సులలో ప్రతి పేద కుటుంబానికి కనీసం ఎకరం భూమి ఇచ్చేందుకు సరిపడా రాష్ట్రంలో భూములున్నాయని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారని,ఈ మేరకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ప్రతి పేద కుటుంబానికి కనీసం ఎకరం భూమి కేటాయించాలని ఆదివాసీ మహా సభ డిమాండ్ చేసింది.2024లో జరుగుతున్న ఎన్నికలకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు ఆదివాసీ,గిరిజన తెగలకు సంబంధించిన అంశాలను తమ పార్టీ మేనిఫెస్టోలలో చేర్చుకోవాలని డిమాండ్ చేసారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆదివాసీ మహాసభ న్యాయ సలహాదారు అయినాపురపు సూర్య నారాయణ మాట్లాడుతూ కోనేరు రంగారావు సిఫార్సులలో సగానికి పైగా షెడ్యూల్డు ప్రాంతంలోని గిరిజనుల అభివృద్ధికి సంబంధించి వున్నాయి.ఈ మేరకు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులన్నీ ఖచ్చితంగా అమలు చేయాల్సిందే నన్నారు. రంపచోడవరం కేంద్రంగా తొలితరం గిరిజన వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు కారం తమ్మన్న దొర జిల్లా ప్రకటించాలని, ఏలూరు జిల్లాలోని కె.ఆర్.పురం ఐ.టి.డి.ఎ.కు స్వాతంత్ర్య సమరయోధుడు కారుకొండ సుబ్బారెడ్డి పేరు పెట్టాలని కోరారు. నకిలీ గిరిజన సర్టిఫికేట్తో పదవులు పొంది అనంతరం కుల ధృవీకరణ పత్రాలు రద్దు చేయబడిన అనంత సత్య ఉదయ భాస్కర్ (అనంతబాబు), కొత్తపల్లి గీత వంటి వ్యక్తులకు యం.యల్.సి, ఎంపీ వంటి పదవులు కట్టబెట్టి గిరిజనుల ప్రయోజనాలకు భంగకరంగా పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. రాజకీయ పార్టీలు వారిని ప్రోత్సహించడం వల్ల నిజమైన గిరిజనులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందన్నారు.11 మండలాలు గల రంపచోడవరం నియోజక వర్గాన్ని 2 అసెంబ్లీ నియోజక వర్గాలుగా విభజించాలని, ఆదిమ గిరిజన తెగలకు (పివిటిజి)లందరికీ అంత్యోదయ కార్డులివ్వాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రేషన్ షాపులను నెల పొడవునా తెరిచే వుంచాలని కోరారు. జి.వో.3 కి చట్ట బద్ధత కల్పించాలి. షెడ్యూల్డు ప్రాంతంలో 100 శాతం ఉద్యోగాలు గిరిజనులకు కేటాయించాలన్నారు. 5వ షెడ్యూల్డు గిరిజన ప్రాంతంలో అక్రమ మైనింగ్ నిలుపుదల చేయాలని, గతంలో వంతాడ, మారేడుమిల్లి గాయత్రీలో అక్రమంగా తవ్వకాలు చేస్తున్నారని తాము ఫిర్యాదు చేసామని దానిపై వంతాడలో 16

కోట్లు, గాయత్రికి 3 కోట్లు నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు ఇస్తే వారు హైకోర్టుకి వెళ్లారని వివరించారు. ఐటిడిఎల పాలకవర్గ సమావేశాలు ప్రతి మూడు నెలలకు నిర్ణీత సమయాలలో విధిగా జరపాలని, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఇతర అవసరాలకు మళ్లించరాదని, పోలవరం ప్రాజక్టును కేంద్ర ప్రభుత్వమే చేపట్టాలన్నారు.పోలవరం నిర్వాసితుల విషయంలో కొత్త భూసేకరణ చట్టం, పీసా చట్టం,అటవీ హక్కుల చట్టం,ఎస్సీ,ఎస్టీ చట్టాలను సక్రమంగా అమలు చేయాలని, పోలవరం ప్రాజెక్టు వలన నిర్వాసితుల్లైన కుటుంబాలలోని అర్హులకు ప్రభుత్వోద్యోగాలు కల్పించాలని, గిరిజనులకు ప్రాధాన్యతనిచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి రాజమహేంద్రవరంలో ప్రత్యేక కోర్టు నెలకొల్పి సత్వర న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేసారు. ఆదివాసీ మహాసభ ప్రతినిధులు అరగంటి వీరభద్రారెడ్డి,కెచ్చెల అబ్బాయి రెడ్డి, ఏలూరు జిల్లా అధ్యక్షుడు మిడియం వెంకట స్వామి, మడకం బంగారు బాబు, తెల్లం శేఖర్, మామిడి చిన్నారెడ్డి,కడబాల బేబి కుమారి, యలగాడ నాగేశ్వరరావు, మద్దిపాటి సతీష్, పలివెల పోశమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సాధనతో ప్రతిభకు మెరుగులు

- బ్యాడ్మింటన్ కోర్టు, స్క్వాష్ కోర్టు శంకుస్థాపన, ప్రారంభోత్సవ సభలో ఎంపీ భరత్

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:

క్రీడాకారులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పిస్తే మరింత సాధన చేసి, తమలోని ప్రతిభను ప్రపంచానికి చాటగలరని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి మార్గాని భరత్ రామ్ అన్నారు. శుక్రవారం నగరంలోని 2వ వార్డు వెంకటరామయ్య నగర్ లో సిటీ బ్యాడ్మింటన్ కోర్టు వద్ద రూ.99 లక్షలతో నూతనంగా నిర్మించిన స్క్వాష్ కోర్టును ఆయన ప్రారంభించారు. అలాగే సిటీ బ్యాడ్మింటన్ కోర్టు వద్ద రూ.3 కోట్లతో చేపట్టే ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు ఎంపీ శంకుస్థాపన చేశారు. అంతకు ముందు 10వ వార్డు మోడల్ కాలనీలో రూ.50 లక్షలతో నిర్మించిన మున్సిపల్ పార్క్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలలో ఎంపీ భరత్ మాట్లాడుతూ వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో రాజమండ్రి నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రతీ అభివృద్ధి పనీ ప్రజలకు ఉపయోగపడాలన్నదే లక్ష్యంగా చేపడుతున్నామని అన్నారు. అయితే ప్రతిపక్షాలు నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక ఇష్టానుసారం విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అది మంచి పద్ధతి కాదన్నారు. సద్విమర్శలను స్వాగతిస్తానన్నారు. అలా కాకుండా బురద జల్లడమే పనిగా పెట్టుకుని విమర్శకులు చేయడం గొప్ప కాదన్నారు. వారి సంస్కారాన్ని బయట పెడుతుందన్నారు. తన లక్ష్యం మాత్రం నగరం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి..విశ్వ నగరంగా ప్రపంచ పటంలో నిలపాలన్నదేనని అన్నారు. ఆ దిశగా ఎన్ని అవరోధాలు, ఆటంకాలు వచ్చినా ప్రజలు తన వెంట ఉన్నంత కాలం ముందుకు కొనసాగుతూనే ఉంటానన్నారు. ప్రజలు తాను చేస్తున్న అభివృద్ధిని చూసి ఆస్వాదిస్తున్నారు..అభినందిస్తున్నారు..మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నారు..ఇంతకంటే ఏమి కావాలన్నారు. రాజమండ్రి నగరంలో ఒకే రోజు 25 వేల మందికి ఇళ్ళ పట్టాలివ్వడం నిజంగా రికార్డు అన్నారు. సీఎం జగనన్న వల్లే ఇది సాధ్యమైందని, ఒక ప్రజాప్రతినిధిగా ఎంతో తృప్తిని పొందానన్నారు. సీఎంగా జగనన్నను, రాజమండ్రి ఎమ్మెల్యేగా తనని గెలిపిస్తే..ఇళ్ళను కూడా కట్టిస్తా అని ఎంపీ భరత్ అన్నారు. ఈ కార్యక్రమాలలో కమిషనర్ కే దినేష్ కుమార్, ఆర్ఎంసీ ఎస్ఈ పాండురంగారావు, వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ రాజకీయ భవిష్యత్‌కు తెలంగాణాయే దిక్కా

- మేడా శ్రీనివాస్,రాజకీయ విశ్లేషకులు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:

పిఠాపురం లో పవన్ కళ్యాణ్ పై ఇంత వ్యతిరేకతకు కారణం ఏమిటి ! ఎందుకు..? మహాసేన రాజేష్ కు మించిన ప్రజా ఆగ్రహం పవన్ కళ్యాణ్ పైనా అని చూస్తున్న అభిమానులు బిత్తర పోతున్నారు. ఆంధ్రప్రదేశ్ పవన్ కళ్యాణ్ కు సొంత నియోజకవర్గం లేకపోవటం దురదృష్టంగా భావించాలి. పవన్ కళ్యాణ్ ను పుట్టిన ఊరు ఆదరించదు. పెరిగిన ఊరు అక్కున చేర్చుకోదు,లోపం ఎక్కడుందో పవన్ కళ్యాణ్ గ్రహించాల్సిన అవసరం ఏర్పడింది. ముఖ్యమంత్రి స్థాయి నేతగా ప్రచారం పొందిన పవన్ కళ్యాణ్ కు సొంత నియోజకవర్గం లేకపోయిందా !అనేక సందర్భాల్లో పవన్ కళ్యాణ్ పుట్టింది ఆంధ్రప్రదేశ్ అయినా జీవితాన్ని ఇచ్చింది మాత్రం తెలంగాణా అన్నారు. మరి అదే నిజమవుతుందా ! పిఠాపురంలో పవన్ కళ్యాణ్ పై వెల్లువెత్తిన ప్రజా ఆగ్రహం పవన్ కళ్యాణ్ పైన అతని స్థిరత్వం లేని రాజకీయ పొత్తుల పైన ! అని ఆ పార్టి వారికి అంతు పట్టడం లేదు. పిఠాపురం లో వెల్లువెత్తిన స్థానికత్వం పోరు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలి అని మేధావులు, యువత కోరుకుంటున్నారు. పిఠాపురం లో పవన్ కళ్యాణ్ ను వ్యతిరేకస్తున్న స్థానికులుకు వర్మ పై అభిమానమా ! ముద్రగడ పై నమ్మకమా ! పవన్ కళ్యాణ్ రాజకీయ నిర్ణయాలపై మేధోమధనం జరపాల్సిన అవసరం ఆ పార్టి కి ఆసన్నమైనది. భవిష్యత్ లో పవన్ కళ్యాణ్ పార్టి ప్రయాణం విలీనం వైపా ! లేక నిశ్శబ్దమేనా ! అనే ప్రశ్న పవన్ కళ్యాణ్ ను నమ్ముకున్న వాళ్లను వెంటాడుతుంది. పవన్ కళ్యాణ్ పోటీని పిఠాపురంలో స్థానికులు వ్యతిరేకిస్తే ఆ పార్టి నుండి పోటి చేస్తున్న వారి పరిస్థితి ఏమిటి. పవన్ కళ్యాణ్ పార్టి నుండి పొత్తులతో పోటి బరిలో వున్న అభ్యర్థులు మోడీ ఫొటో తో ప్రచారం చేసుకోవాలా ! చంద్రబాబు ఫొటో తోనా తెలల్సిన అవసరం వుంది. పవన్ కళ్యాణ్ రాజకీయ నిర్ణయాలు ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ అస్తితకు దారి తీస్తుంది. స్థానిక నేతలను సంప్రదించకుండా అధినేతలు తీసుకునే నిర్ణయాలపై తిరగబడే పరిస్థితులు ఆ పార్టీల భవిష్యత్ కు, మనుగడకు శుభప్రదం కాదు. ప్రజలు కోరుకునే నేతలను స్వాగతించే మంచి రోజులు వస్తున్నాయా ! ఒక్క పిఠాపురం లోనే పొత్తులు పొడవటం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా పొడుస్తాయా ! పిఠాపురం ఘటన, పి గన్నవరం ఘటన రాజకీయ దురందరుడు అయిన చంద్రబాబు ను ఆలోచింప చేస్తుందా ! పొత్తులు పెటాకులు కాకుంటే చంద్రబాబు రాజకీయ భవిష్యత్ కూడా గ్యారంటీ లేదనిపిస్తుంది. పొత్తులు విధ్వంసం తెలుగుదేశం పార్టి వారిని సైతం కలవర పెట్టడం ఖాయంగా కనపడుతుంది. పొత్తులు పొడిచినా, పెటాకులైనా సరే భవిష్యత్ లో పవన్ కళ్యాణ్ రాజకీయ ఉనికికే ప్రమాదంగా భావినాలి.

ఈ నెల 17న జరిగే గ్రూప్-1 పరీక్షలను అధికారులు సజావుగా నిర్వహించాలి

జిల్లా రెవిన్యూ అధికారి డా. డి. తిప్పేనాయక్

కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్

ఈ నెల 17వ తేదీన జిల్లాలో గ్రూప్-1 పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్ లైజాన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లను కోరారు. శుక్రవారం మద్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద హాలులో గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు నియమితులైన లైజాన్ అధికారులు, ఛీఫ్ సూపరింటెండెంట్లతో డిఆర్ఓ తిప్పేనాయక్ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ ఆదివారం నాడు నిర్వహిస్తున్న గ్రూప్-1 పరీక్షలకు జిల్లాలో మొత్తం 6,843 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. వీరి కోసం సూరంపాలెంలోని ఆదిత్య విద్యా సంస్థ లో 11 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ, సమన్వయం కొరకు 11 మంది జిల్లా అధికారులు లైజన్ అధికారులుగా వ్యవహరిస్తారని, మరో ముగ్గురు తహశిల్దారులు సహకరిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు, సదుపాయాలను ఛీఫ్ సూపరింటెండ్లు చేపట్టాలని, పరీక్షల నిర్వహణపై ఎపిపిఎస్సి జారీ చేసిన సూచనలను ఇన్విజిలేటర్లు అందరికీ ముందుగా అవగాహన కల్పించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స పోస్ట్ ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకు, పరీక్షా సమయంలో అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా అందించాలని ఈపిడిసిఎల్ అధికారులను, ఎస్కార్టు, భద్రతా ఏర్పాటల కొరకు పోలీస్ శాఖను ఆయన కోరారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకునేందుకు వీలుగా తగిన సంఖ్యలో బస్సు సర్వీసులు నిర్వహించాలని ఆర్టిసి అధికారులను కోరారు. అన్ని పరీక్షా కేంద్రాలలో సిసి కెమేరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఛీఫ్ సూపరింటెండెంట్ తప్ప మరేవ్వరూ పరీక్షా కేంద్రంలో సెల్ ఫోన్లు గాని, ఎలక్ట్రానిక్ పరికరాలు వినియోగించడం నిషేధమని తెలిపారు. అనంతరం ఎపిపిఎస్సి అసిస్టెంట్ సెక్రటరీ వసంత కుమార్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. సమావేశంలో లైజాన్ ఆఫీసర్లు వ్యవసాయశాఖ జేడి ఎన్.విజయకుమార్, పశుసంవర్ధక శాఖ జేడి సూర్యప్రకాషరావు, డ్వామాపిడి పి.వెంకటలక్ష్మి, జియం-డిఐసి టి.మురళి, ఆర్టిసి ఆర్ఎం శ్రీనివాసరావు, చీఫ్ సూపరింటెండెంట్లు, తహశిల్దారులు పాల్గొన్నారు.

బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షీరాం 90 వ జయంతి

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:

బహుజనుల దిక్సూచి, బహుజన రాజ్యాదికార సిద్ధాంతకర్త మాన్యవర్ కాన్షీరామ్ 90వ జయంతి కార్యక్రమాన్ని రాజమండ్రి క్వారీ సెంటర్ నందు గల బహుజననాయకుల విగ్రహాల వద్ద రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నాల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. పట్నాల విజయ్ మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం కులం, డబ్బు లేకుండానే ఎలా ఓటు ద్వారా సాధించికోవచ్చో కాన్షీరామ్ చేసి చూపించారని అన్నారు. కాన్షీరామ్ బాటలో బహుజనుల ఓటు హక్కు వినియోగించు కొని రాజ్యాధికారం సాధించు కోవాలని అన్నారు. ఓటు, నోటు ద్వారా రాజ్యాధికారం సాధించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు పట్నాల విజయకుమార్, గెడ్డం డేవిడ్ నెల్సన్ బాబు, కొల్లం శ్రీను, సిర్రా భరత్ రావు , పటమట గణేశ్వరరావు, గడ్డం ప్రసాద్, కొండపల్లి సూరి బాబు, కొత్తపల్లి శేఖర్ బుద్ధ జాన్, కొల్ల ధనరాజు, చిగురుపాటి రాఘవ, గుమ్మపు ఏసు తదితరులు పాల్గొన్నారు.

జనసేన 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగవరం గ్రామంలో కేక్ కటింగ్

సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:

తూర్పు గోదావరి సీతానగరం మండలం సింగవరంలో జనసేన పార్టీ ఆవిర్భావ 11వ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ నాయకుడు బిళ్ళా రామలింగేశ్వర రావు ఆధ్వర్యంలో కేకును కట్ చేసి పలువురు జనసైనికులకు, టిడిపి నాయకులకు,బిజెపి కార్యకర్తలకు స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా బిళ్ళా రామలింగేశ్వర రావు మాట్లాడుతూ జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడులకను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ మీద ఉన్న అభిమానంతో జనసేన ఆవిర్భవించి నేటికి పదకొండేళ్లు గడిచినా అభిమానుల్లో ఉత్సాహం మరింత రెట్టింపు గానే కనిపిస్తుందని అన్నారు.ఎఈ సారి రెండు పార్లమెంటు స్థానాలు,21 అసెంబ్లీ స్థానాల్లో జనసేన పోటీ చేయనుందని అత్యధిక మెజారిటీతో గెలిచి ఏపీ రాజకీయాల్లో జనసేన ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. జనసేనా,తెలుగుదేశం,బిజేపీ పార్టీల కలయికతో 2024 ఎన్నికల్లో గెలుపు తప్పనిసరి అని నేటి అధికార పార్టీ ఇంటికి వెళ్లాల్సిందేనని అన్నారు. రాజానగరం నియోజకవర్గంలో బత్తుల బలరామకృష్ణ కు ఎమ్మెల్యే సీటును అందించి అధిష్ఠానం మంచి నిర్ణయం తీసుకుందని దానికి కట్టుబడి మేమంతా అధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

శనివారం డయల్ యువర్ డీఎం

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్

అమలాపురం ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికులకు అందిస్తున్న సేవలపై 16వ తేదీ శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అమలాపురం డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణ మూర్తి తెలియజేశారు. ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రయాణికులు తమ సలహాలు సూచనలను 9959 225576 సెల్ నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చునని ఆయన తెలిపారు. అమలాపురం డిపో పరిధి లోని ప్రయాణికులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రజలకు వినియోగ దారుల హక్కుల చట్టం పై అవగాహన కల్పించాలి: ఎంపిడిఓ కృష్ణ మోహన్

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :

అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో 2024 సాధారణ ఎన్నికల ఆదర్శ ప్రవర్తనా నియమావళి గ్రామ పంచాయతీల పరిధిలో అమలు చేయడంలో కార్యదర్శుల, సచివాలయం సిబ్బంది పాత్ర పై ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ అవగాహన కల్పించారు. వేసవి కాలంలో గ్రామాల్లో త్రాగునీటి సరఫరా పై దృష్టి పెట్టాలని కార్యదర్శులను, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ను ఆదేశించారు. అనంతరం ప్రపంచ వినియోగ దారుల హక్కుల దినోత్సవం నిర్వహించి గ్రామాల్లో ప్రజల్లో వినియోగ దారుల హక్కుల చట్టం పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, కార్యదర్శులు రాజ్ మోహన్, శ్రీనివాస్, రాజా, సత్యనారయణ, శ్రీ రామ చంద్ర మూర్తి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జి.జి.యు.లో ఎన్‌సిసి రైఫిల్ షుటింగ్ పోటీలు

రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:

కాకినాడ గ్రూప్ ఎన్.సి.సి 18 ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో అంతర్ డైరెక్టరేట్ స్పోర్ట్స్ షుటింగ్ కాంపిటేషన్ (ఐడిఎస్ఎస్ సి) ట్ర యల్ నెంబర్1 ఫైరింగ్ ప్రాక్టీస్ గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జి.జి.యు.) ప్రాంగణంలో శు క్రవారం 18 ఆంధ్రా బెటాలియన్ కమాండర్ కల్నల్ సావన్ గౌడర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సుబేదార్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 18 ఆంధ్ర బెటాలియన్, 3 ఆంధ్ర బాలికల బెటాలియన్, 9 ఎయిర్ స్క్వాడెన్ క్యాడెట్స్ నుంచి 103 మంది ఎన్. సి .సి. విద్యార్థులు దీనికి హాజరయ్యారన్నారు. ఈ పోటీలలో ఎంపికైన వారు జాతీయస్థాయి ఎన్ సి సి షుటింగ్ పోటీలలో పాల్గొంటారని సుబేదార్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గైట్ కళాశాలవైస్ ప్రిన్సిపాల్ ఎస్ .వి.ఎస్.ఎన్.మూర్తి., డీన్ డాక్టర్ టి.జయానంద కుమార్, ఎన్.సి .సి. ఏ.ఎన్.ఓ.ఏ తేజేశ్వర రాజు,18 ఆంధ్ర ఎన్.సి.సి.పి.ఐ సిబ్బంది పాల్గొన్నారు.

"జూదానికి యువతరం బలి కాకూడదు"

- ఎక్సైజ్ ఎస్పీ

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్

ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగులు, సైబర్ నేరాల వలలో చిక్కు కోవద్దని, మత్తు పదార్థాలకు, చెడు వ్యవసనాలు, అలవాట్లకు యువత దూరంగా ఉండాలని కాకినాడ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ శ్రీరంగ దొర పిలుపును ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి కొండ వారి పేటలో జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ఆధ్వర్యంలో " నాటు సారా, గంజాయి నిర్మూలన ం యువత పరివర్తన అవగాహన సదస్సు"ను గురువారం రాత్రి 7 గంటలకు నిర్వహించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో శ్రీరంగదొర మాట్లాడారు. విద్యా పరంగా ఏ సమస్య వచ్చినా, ఏ సలహాలు, సూచనలు కావాలన్నా అవి అందించేందుకు సదా మేము ముందే సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. ఊహించని విపత్తులను ఎలా ఎదుర్కోవాలనే అంశాలను, ఆయన జీవితంలోని అనుభవాలనూ

వివరించారు. ప్రత్తిపాడు ఎక్సైజ్ శాఖ సిఐ. చిరంజీవి మాట్లాడుతూ... సెల్ ఫోన్ అతిగా వాడడం, గేమ్ ఆడుతూ... ఫోనుల నిమిత్తం కుటుంబ పెద్దలను ఇబ్బంది పెట్టడం తగదని చెబుతూ, ఆండ్రాయిడ్ ఫోన్ల అతి వినియోగ పర్యవాసనాల ప్రభావం ఏ మేర ఉంటుందో అర్థవంతంగా విధంగా వివరించారు. సమాజంలోని నేటి చెడు వ్యసనాల ఫలితంగా విద్యార్థులకు, యువతీ, యువకులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా వాటిని తమ శాఖ దృష్టికి తీసుకొస్తే మరుక్షణమే వాటికి పరిష్కార మార్గం చూపగలమని హామీ ఇచ్చారు. శంఖవరం మండల తాసిల్దార్ రాజకుమారి మాట్లాడుతూ "విద్య రేపటి ఉన్నతికి పునాది" అని భావించి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలకు మనల్ని ఆ విద్యే చేరుస్తుంది అన్నారు. మంచిగా చదివి యువత ఉన్నత అధికారులుగా రావాలని తాను ఆశపడుతున్నట్లు విద్యార్థులతో తాహసిల్దార్ చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు కత్తిపూడి గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యాపారవేత్త గాబు గంగాధర్ సౌజన్యంతో సమకూర్చిన పరీక్షల అట్టలు, నోట్ బుక్స్, పెన్నులను అధికారులు బహూకరించి ఆశీస్సులు అందించినారు. ఈ కార్యక్రమంలో గాబు గంగాధర్, చిత్తారపు వరహాలబాబు తదితరులు పాల్గొన్నారు.

తిరుమాలిలో జగనన్న సురక్ష కార్యక్రమం

ఏలేశ్వరం. మార్చి 15 .విశ్వం వాయిస్ న్యూస్....

ఏలేశ్వరం:మండలంలోని తిరుమాలి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ వరుపుల సుబ్బారావు హాజరయ్యి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. వైద్యకు, విద్యకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని అన్నారు.వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా సుమారు 2500 రోగాలను గుర్తించి వాటిని ఆరోగ్యశ్రీలో చేర్చడం జరిగిందని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి పేదవాడికి మెరుగైన కార్పొరేట్ వైద్యం అందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూతి వీర కృష్ణ ప్రసాద్, ఏలేశ్వరం సొసైటీ అధ్యక్షులు ఓలేటి చంటి, ఏలేశ్వరం మండల కన్వీనర్ అడపా



పార్థసారథి,తూర్పు లక్ష్మీపురం ఎంపీటీసీ ఇసనగిరి ప్రసాద్, వైద్య సిబ్బంది,స్థానిక వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మన్యం ప్రాంతాన్ని మెరుగ్గా పార్టీని చురుగ్గా ముందుకు తీసుకెళ్తాను

రంపచోడవరం టిడిపి అభ్యర్థి మిరియాల శిరీష

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్

రంపచోడవరం, అతి పెద్ద నియోజక వర్గం గతంలో ఎల్లవరం నియోజకవర్గంగా ఉన్నప్పుడు ఏడు మండలాలుగా ఉండేది. ఆ తర్వాత రాష్ట్ర విభజన తర్వాత మిగిలిన నాలుగు మండలాల కలిసి 11 మండలాలుగా ఏర్పడి రంపచోడవరం నియోజకవర్గం అయింది. రంపచోడవరం నియోజకవర్గంలో ఎప్పుడూ కూడా ఆలస్యంగానే ఏ పార్టీ అయినా అభ్యర్థిని ప్రకటించేవారు. ఆ అభ్యర్థి 11 నియోజకవర్గాల్లో తిరిగే సమయం లేక రోడ్ షాలతో ప్రచారం సరిపెట్టేవారు. కానీ ఈసారి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముందుగానే అభ్యర్థిని ప్రకటించడం విశేషం. శిరీష గెలుపు సాధ్యమేనా! శిరీష గెలుపుడు మిత్రులు సహకరిస్తారా? గురువారం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన రెండో జాబితాలో రంప చోడవరం నియోజకవర్గానికి నూతన మహిళ మిర్యాల శిరీష రంపచోడవరం శాసనసభ్యురాలుగా పోటీ చేయడానికి అభ్యర్థిగా ప్రకటించారు. ఈమె పూర్తి పేరు మిరియాల శిరేష దేవి భర్త విజయభాస్కర్, మిర్యాల శిరీష దేవి బీఏ, వీరణి చదివారు. కులం కోయ (హిందు) శిరీష స్వగ్రామం వైఎస్ఆర్ జిల్లా, రాజవొమ్మంగి మండలం కింద్ర పంచాయతీ, అనంతగిరి గ్రామం. ఈమె వృత్తి రీత్యా అనంతగిరిలోఎఅంగన్వాడి కార్యకర్తగా పనిచేశారు. రాజకీయంగా కొత్తయినా తెలుగుదేశం జనసేన బిజెపి కలయికలో భాగంగా అరకు పార్లమెంట్ అభ్యర్థిగా కొత్తపల్లి గీతకు బస్తున్నారని, ఆ కొత్తపల్లి గీత మద్దతుతో మిరియాల శిరీష దేవి సీటు రావడానికి కొత్తపల్లి గీత గణిగా ప్రయత్నం చేశారని వినికిడి? రంపచోడవరం నియోజకవర్గానికి సీనియర్ శాసనసభ్యులైన శీతం శెట్టి వెంక టేశ్వరరావు, బాబు రమేష్, వంతల రాజేశ్వరి, గోర్ల సునీత పళ్ళలా రాంకుమార్ రెడ్డి, తీగల ప్రభ కారం శేషయ్యమ్మ ఇంకా చాలామంది ఎవరు ప్రయత్నాలు వారు చేసిన మధ్యలో వచ్చి మిరియాల శిరీష దేవి సీటు సాధించడం విశేషం. ఇకపోతే పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత వంతల రాజేశ్వరి దేవి 11 మండలాలు కలియ

తిరుగుతూ ఏ తెలుగుదేశం కార్యకర్తగా ఆపద వచ్చిన నేను ఉన్నాను అని వెంటనే స్పందించి ఇప్పటి వరకు పార్టీని రక్షించుకుంటూ వచ్చారు. సీనియర్ శాసన సభ్యులైన వెంకటేశ్వరరావు పార్టీ పెద్దలతో పరిచయాలు పెంచుకుంటూ అప్పటినుండి ఇప్పటివరకు మూడుసార్లు ఎమ్మెల్యేగా నెగ్గి తెలుగుదేశం పార్టీలో సీనియర్ కావదసభ్యులు గా కొనసాగుతు, మరొక ప్రక్కు స్వర్గీయ చిన్న జోగరాజు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులుగా ఎల్లవరం నియోజక వర్గంలో ప్రతి ఒక్కరికి సుపరిచితులై తర్వాత వారి కొత్త పల్లిగీత మద్దతు? ఈ కంటతడి పెట్టిన వంతల్ల రెచ్చిపోయి శిరీష ఫ్లెక్సిలను చింపిన తెలుగు తమ్ముళ్లు! కుమారుడైన చిన్నంబాబు రమేష్ కూడ ఎమ్మెల్యే సీటు ఇచ్చి ఒక ఐదు సంవత్సరాలు పరిపాలించి బాబు రమేష్ కూడా నియోజకవర్గంలో అందరితో పరిచయాలు పెంచుకుంటూ వచ్చారు. ఒకపక్క సర్వేలన్నీ వంతలకు అనుకూలంగా ఉన్నా యని చెప్పిన, సీనియర్ శాసనసభ్యులు కూడా పక్కనపెట్టి కొత్తగా వచ్చిన మిరియాల శిరీష దేవికి ఎమ్మెల్యే సీటు ఇవ్వడం వలన మిత్రులకు సహకరిస్తారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న మిరియాల శిరీష అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే 11 మండలా లలో అక్కడక్కడ మద్దతు కాని ఎక్కువ స్థానాలలో తీవ్రవ్యతి రేకత ఏర్పడింది. కానీ కొంతమంది సీనియర్ కార్యకర్తలు డబ్బుంటేనే రాజకీయమని డబ్బు లేకపోతే పార్టీలో ఎంత సీనియార్టీ ఉన్న పని చేయడని ఆ డబ్బు లేక మేము సీటు కోల్పో యామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపోతే మిర్యాల శిరీష ఎన్టీ కోయ తెగస్తురాలనని నా బందువులు దివంగత బాపన్న దొర, చో మల్లికార్జునరావు, అబ్బాయి దొర, ముసలయ్య, కన్న య్యములు వీరందరూ నా రక్తసంబంధీకులని, అత్తమామలైన మటన్ జోషి డీఎమ్స్ అమ్మలి కేంద్ర సర్పంచిగా పని చేశారస్ 1972 సంవత్సరం నుండి నేటి వరకు రాజకీయ ప్రాధాన్యత నోచుకోలేదని నా భర్త మాట విజయభాస్కర్ తూర్పు వన్నెంలో బలమైన చైతన్యవంతమైన వాల్మీకి కులానికి చెందిన వారని. నా తల్లి, అత్త కొండ రెడ్డి తె గస్తులని కనుక గిరిజన, గిరిజనేతరు లతో సంబంధ బాంధవ్యాలు ఉన్నాయని, అందరితో కలిసి పనిచేస్తానని తనకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అన్ని పార్టీల వారికి ఇళ్ళపట్టాలు ఇచ్చిన ఘనత మాదే

- అర్హత చూశాం తప్ప ఏ పార్టీ, ఏ కులం అనేది చూడలేదు
- టీడీపీ,జనసేన వారికి కూడా ఇళ్ళ పట్టాలు ఇచ్చాం
- రాజమండ్రిసిటీలో 25 వేల ఇళ్ళ పట్టాల పంపిణీ ఓ చరిత్ర
- గతంలో ఏ పార్టీ ఇలా ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయలేదు
- వైసీపీ రాజమండ్రిసిటీ అధ్యక్షుడు అడపా శ్రీహరి

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:

ఇళ్ళపట్టాలు పొందడానికి నిబంధనల ప్రకారం అర్హత ఉందా లేదా అనేది చూశాం తప్ప ఏ పార్టీ,ఏకులం అనేది చూడకుండా ఇళ్ళస్థలాల పట్టాలు పంపిణీ చేశామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ అధ్యక్షుడు అడపా శ్రీహరి తెలిపారు.టీడీపీ,జనసేన, ఇతర పార్టీల వారికి కూడా ఇళ్ళ స్థలాలు ఇచ్చి సంక్షేమం విషయంలో అందరిని సమానంగా చూస్తామని మరోసారి చాటి చెప్పామన్నారు.సుబ్రహ్మణ్యం మైదానంలో ఎంపీ, రాజమండ్రి సిటీ వైసీపీ కోఆర్డినేటర్ మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో 25 వేల ఇళ్ళపట్టాలు ఆడపడుచులకు అందచేసిన ఘనత జగనన్న ప్రభుత్వానిదేనని అన్నారు.సుమారు 530 ఎకరాల్లో రూ.300 కోట్ల వ్యయంతో రాజమండ్రి నగరంలోని 25 వేల మంది అక్క చెల్లెమ్మలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చామని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలాచేయలేదని లబ్దిదారులే చెబుతున్నారని అడపా శ్రీహరి గుర్తు చేశారు.తమ ప్రభుత్వం ప్రజలకు మేలుచేసే ప్రభుత్వమని,ఇళ్ళ స్థలాలు ఇవ్వడంద్వారా మహిళల సొంత ఇంటికల నెరవేర్చడం తోపాటు వారిని ఆస్థికి యజమానులను చేసిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డిదేనని అన్నారు.సంక్షేమం,అభివృద్ధి పనులతో సుపరిపాలన అందిస్తున్న జగనన్న మరోసారి ముఖ్యమంత్రి అయ్యే విధంగా ప్రజలు ఆశీర్వదించాలని, రాజమండ్రి సిటీ వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అడపా శ్రీహరి కోరారు.



ఉమెన్ ఐకాన్ అవార్డు గ్రహీతను సన్మానించిన ఎమ్మెల్సీ ఇజ్రాయెల్ :

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామానికి చెందిన తరుణ్ కుమార్ గారి భార్య కట్టా జ్యోతి కి మహిళా దినోత్సవం సందర్భంగా "గ్లోబల్ పీస్ కల్చరల్ అసోసియేషన్" హైదరాబాద్ వారు సేవారంగంలో గుర్తించి "ఉమెన్ ఐకాన్ నేషనల్ అవార్డు 2024" ప్రధానం చేయటం జరిగింది. సేవారంగంలో జల్లి విక్టరీ కుమార్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపులు, ఓల్డ్ ఏజ్ హెూం లో డొనేషన్లు మరియు వికలాంగులకు సేవ చేసినందుకు ఈ అవార్డును ప్రధానం చేయటం జరిగింది. ఈ అవార్డును తెలంగాణ శాసనమండలి సభ్యురాలు ఎస్. వాణిదేవి చే అందుకోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ కట్టా జ్యోతి ని తన కార్యాలయమునకు పిలిపించి దుస్సాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ సమాజానికి మరింత మెరుగైన సేవచేసి మరిన్ని అవార్డులు సాధించాలని తద్వారా గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.

ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షునిగా డి.బి.లోక్

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్

ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షునిగా లోక్.. అమలాపురం పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది, ఉద్యమ నాయకుడు డి.బి.లోక్ ను రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా..కోబ్రాగడ్.. రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు సునీల్ రామ్ టేక్ ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్రంలో ఆర్పీఐ ను మరింత బలోపేతం చేయాలని కోరారు.

రానున్నది ఉమ్మడి ప్రభుత్వమే

మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు..

రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :

రానున్న ఎన్నికల్లో విజయం సాధించేది ఉమ్మడి ప్రభుత్వమేనని, ఎవరూ అధైర్య పడొద్దని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండలం, మాచవరం గ్రామంలో శుక్రవారం సాయంత్రం బూత్ ఇన్ ఛార్జ్ లు, కుటుంబ సాధికార సారథులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఇటీవలె మృతిచెందిన తెలుగుదేశంపార్టీ మాజీ నీటిసంఘం ఉపాధ్యక్షులు మల్లిడి ఆదినారాయణరెడ్డి కి సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ-జనసేన-బీజేపి పార్టీల పొత్తు ఒక సరికొత్త చరిత్ర సృష్టిస్తుందని, ఇందులో ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశారు. త్వరలోనే ఉమ్మడి ప్రభుత్వం వస్తుందని, ఎవరూ భయపడాల్సిన పనిలేదన్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఈ ఎన్నికల్లో విజయంసాధించేలా కృషిచేయాలన్నారు. మీ పరిధిలోని ప్రతీ ఒక్కరికీ ఈ ఎన్నికలు ఎంత ముఖ్యమో తెలియజేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అందరం కలసికట్టుగా ముందుకు సాగి సైకిల్ గుర్తు పై ఓటు వేసి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు వీరెళ్ళ కృష్ణమూర్తి, కర్రి వెంకట రామకృష్ణారెడ్డి, సబ్బెళ్ళ వెంకన్నబాబు, మేడపాటి రవీంద్రరెడ్డి, కొవ్వూరి ఆదిరెడ్డి, రిమ్మలపూడి సత్యన్నారాయణ, కోడి చిన అప్పారావు, గండి చంద్రశేఖర్, కాదా కేదారేశ్వరుడు, రొంగల శ్రీనివాస్, మలకా అప్పారావు, దాసరి శ్రీనివాస్, నెల్లి రాము, తిపర్తి శ్రీరమేష్, గొల్తి అంజి, తదితర్లు పాల్గొన్నారు.

వరుస చేరికలతో టీడీపీ శ్రేణుల్లో జోష్

రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :

టీడీపీ-జనసేన-బీజేపి కూటమి సిద్ధాంతాలు మెచ్చి తెలుగుదేశంపార్టీలోకి వరుస చేరికలు కొనసాగుతున్నాయి. వరుస చేరికలతో నాయకులు, కార్యకర్తలలో జోష్ కనిపిస్తుంది. శుక్రవారం మండలంలో మాచవరం గ్రామానికి చెందిన సబ్బెళ్ళ చంద్రారెడ్డి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం మాజీ సర్పంచ్ రొంగల శ్రీను పార్టీలో చేరిన సబ్బెళ్ళ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సల్లమిల్లి మణికంఠరెడ్డి, మల్లిడి గణపతి రెడ్డి, రాళ్ళ నాగబాబు, భామిశెట్టి వీరబాబు, భామిశెట్టి వెంకటేష్, కట్టా రామన్న, తేలు ఏసు, గుత్తుల సీతయ్య, గెద్దాడ భూలోకం, వల్లి వీరబాబు, పంపన సుబ్బారావు, కట్టా వీరవెంకట సత్యన్నారాయణ, జి.గణేష్, సి.హెచ్.దుర్గా ప్రసాద్, సువర్ణ రాజు లు శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశంపార్టీలోకి చేరారు. వీరందరికి ఎమ్మెల్యే టీడీపీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు వీరెళ్ళ కృష్ణమూర్తి, కర్రి వెంకట రామకృష్ణారెడ్డి, సబ్బెళ్ళ వెంకన్నబాబు, మేడపాటి రవీంద్రరెడ్డి, కొవ్వూరి ఆదిరెడ్డి, రిమ్మలపూడి సత్యన్నారాయణ, కోడి చిన అప్పారావు, గండి చంద్రశేఖర్, కాదా కేదారేశ్వరుడు, రొంగల శ్రీనివాస్, మలకా అప్పారావు, దాసరి శ్రీనివాస్, నెల్లి రాము, తిపర్తి శ్రీరమేష్, గొల్తి అంజి, తదితర్లు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు ప్రజలు సహకరించండి

కొత్తపేట మార్చి 15. విశ్వం వాయిస్ న్యూస్.

కొత్తపేట మండలం లో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు ప్రజలు సహకరించాలని రావులపాలెం సిఐ ఎం రామకుమార్,కొత్తపేట ఎస్సై యమ్ అశోక్ అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్, కొత్తపేట డిఎస్పి కెవి రమణ ఆదేశాల మేరకు శాంతి భద్రతలకు విగాథం కలగకుండా ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి మందపల్లి ఎనుగుమహల్ గంటి పల్లిపలెం గ్రామాల్లో పోలీసుల కవాతు నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడానికి ప్రధాన కారణం ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ధైర్యాన్ని నింపేందుకేనని, ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, దానికి పోలీసుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని సిఐ, ఎస్సై అన్నారు.ఈ కార్యక్రమంలో యస్ టి ఎల్ ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సైన్స్ మాసోత్సవాల్లో భాగంగా క్విజ్ పోటీల విజేతలకు బహుమతి ప్రధానం

కొత్తపేట అత్రేయపురం మార్చి 15.విశ్వం వాయిస్ న్యూస్.

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం లోని బొబ్బర్లంక మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు సైన్స్ మాసోత్సవాల్లో భాగంగా క్విజ్ పోటీలను ఆత్రేయపురం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.పోలారావు ఆధ్వర్యంలో క్విజ్ మాస్టర్ పి.శాంతిజ్యోతి పాఠశాల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలలో విజేతలైన సత్యప్రియ, అర్జున్ లకు బహుమతులను అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో యం.పోలారావు, పి.శాంతిజ్యోతి, ఎన్. వి.ఎస్.ఎస్. ఎన్.రాజు, జి.నాగేశ్వరరావు, టి.శివ పార్వతి పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కండ్రిగలో డస్ట్‌బిన్‌లు పంపిణీ

కొత్తపేట మార్చి 15.విశ్వం వాయిస్ న్యూస్.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ దూనబోయిన నవదీప శ్రీనివాస్ అన్నారు. కొత్తపేట మండలం కండ్రిగ గ్రామంలో డస్ట్ బిన్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవదీప శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా డస్ట్ బిన్లను పంపిణీ చేసామని చెప్పారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి చెత్తను డస్ట్ బిన్లలో వేయాలన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో ప్రతీ కుటుంబానికి మేలు

బండారు సత్యానందరావు

కొత్తపేట మార్చి15. విశ్వం వాయిస్ న్యూస్.

చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామ శివారు రాకుర్తివారిపాలెంలో జరిగిన బాబు షఉరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో సత్యానందరావు పాల్గొన్నారు. ఇంటిటికి తిరిగి సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వతిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావటం ఖాయమని, వచ్చిన తరువాత శివారు గ్రామాల అభివృద్ధి చేసి తద్వారా గ్రామాల అభివృద్ధికి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మండల మరియు మోడేకుర్రు గ్రామ మరియు శివారు గ్రామాల తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

మెయిన్ రోడ్డు అభివృద్ధి పనులకు ఎంపీ శంకుస్థాపన

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:

నగరంలోని 21, 25 డివిజన్ల పరిధిలోగల మెయిన్ రోడ్డు అభివృద్ధి పనులకు రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి మార్గాని భరత్ రామ్, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు శంకుస్థాపన చేశారు. మెయిన్ రోడ్డు రత్నా ప్యాలెస్ నుండి ఆంధ్రా బుక్ స్టాల్ వరకూ 450 మీటర్ల పొడవు, 12 మీటర్ల వెడల్పుతో బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయనున్నారు. ఈ కార్యక్రమంలో నగర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, అడపా రఘు, ఆరవ సురేష్, బెజవాడ రాజ్ కుమార్, బాలమురళి తదితర నేతలు పాల్గొన్నారు.

చీరలు మాకొద్దు... పెంచిన విద్యుత్ చార్జీల తగ్గింపే ముద్దు

- సబ్ స్టేషన్ ఎదుట మహిళలు టిడిపి నాయకులు ఆందోళన

రాజమహేంద్రవరం , విశ్వం వాయిస్ న్యూస్:

మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు రాజమండ్రి ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ చేసిన చీరల పంపిణీ కార్యక్రమం బెడిసి కొడుతోంది. గురువారం బెస్తా వీధికి చెందిన మహిళలు తమకు చీరలు వద్దు... సురక్షితమైన మంచినీరు కావాలంటూ రోడ్డుపై బైఠాయించి భరత్ రామ్ ఇచ్చిన చీరలను రోడ్డుపై వేసి దగ్ధం చేసిన సంఘటన 24 గంటలు గడవకు ముందే మరో సంఘటన చోటుచేసుకుంది. స్థానిక 30వ డివిజన్ కు చెందిన మహిళలు అధిక సంఖ్యలో జాంపేట విద్యుత్ సబ్స్టేషన్ (డి2) వద్దకు చేరుకుని తమకు "చీరలు వద్దు పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గింపే ముద్దు" అంటూ నినాదాలు చేస్తూ ఎంపీ భరత్ రామ్ పంపిణీ చేయించిన చీరలను ఆ సబ్ స్టేషన్ లోపలికి విసిరి కొట్టారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ బిజెపి - టిడిపి - జనసేన కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ ఉన్నట్టుండి మహిళల పట్ల ఎంపీ భరత్ రామ్ కు ఎందుకు అంత అభిమానం పుట్టుకొచ్చిందో అర్థం కావడం లేదన్నారు. చీరలు సారెలు పంచితే ఓట్లు వేసేస్తారన్న భ్రమలో ఉన్న భరత్ రామ్ ఆలోచనను మహిళలంతా అహహించుకుంటున్నారని అన్నారు. నాడు ఎన్నికల సమయంలో దేవుడి దయవల్ల మన ప్రభుత్వం వస్తే పెంచిన ధరలన్నీ తగ్గిస్తామంటూనే సామాన్యుల

నడ్డి విరిగేలా నిత్యవసర ధరలు పన్నులు విపరీతంగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. పెంచిన విద్యుత్ చార్జీలు, పెంచిన పన్నులు, అన్ని రకాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఎరక కొండ, టిడిపి నాయకులు కృష్ణఫర్, టిల్లు బాయ్, తుత్తరపూడి రమణ, టౌన్ లీగల్ సెల్ గౌరవ అధికార ప్రతినిధి నరాల రమణమూర్తి, చాపల చిన్న రాజు, కోసూరి చండిప్రియ, రెల్లా సత్తిబాబు, ఈపి కిషోర్, తుల్లి పద్మ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన స్టీల్ ప్లాంట్ డిక్లరేషన్ సభను విజయవంతం చేయండి

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్

రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొహమ్మద్ అలీ షేక్ మాట్లాడుతూ ఈనెల 16వ తారీకు శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన స్టీల్ ప్లాంట్ డిక్లరేషన్ సభను పార్టీలకతీతంగా ప్రజల స్వచ్ఛందంగా పాల్గొని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అయినటువంటి స్టీల్ ప్లాంట్ ను రక్షించుకోవడంలో భాగంగా జరగబోయే సభలో తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి పాల్గొనున్నారని ఈ సభలో రంపచోడవరం

నియోజకవర్గం వేలాదిగా పాల్గొనాలని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కాంగ్రెస్ పార్టీ పూర్తి వ్యతిరేకమని కేంద్రంలో త్వరలో అధికారంలో రానున్నామని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పట్ల జనసేన టిడిపి వైసిపి వైఖరి తెలపాలని వారి మౌనాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని త్వరలో ఈ పార్టీలన్నిటికీ ప్రజలే బుద్ధి చెబుతారని విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన సభను మండలం నుండి ప్రజలు పాల్గొని స్టీల్ ప్లాంట్ డిక్లరేషన్ సభను విజయవంతం చేయాలని రాజవొమ్మంగి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొహమ్మద్ అలీ షేక్ కోరారు.

చేపల వ్యాపారుల జీవితాలను రోడ్డుమీద పడేయవద్దు

- చేపల వ్యాపారులకు లాటరీ పద్ధతి వద్దు .. పూర్వ పద్ధతే అమలు చేయండి

- రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ వద్ద జాంపేట చేపల వర్తక సంక్షేమ సంఘం ధర్నా..

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:

చేపల వ్యాపారులకు లాటరీ పద్ధతి వద్దని, పూర్వ పద్ధతినే కొనసాగించాలని జాంపేట చేపల మార్కెట్ హోల్ సేల్ అండ్ రిటైల్ చేపల వర్తక సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈమేరకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం దగ్గర సంఘం ఆధ్వర్యాన ఆందోళనకారులు శుక్రవారం ధర్నా నిర్వహించారు.చేపల మార్కెట్ లో గతంలో జాగాల (ప్లేసులు) విషయంలో తగాదాలు జరిగేవని, దాంతో స్థానిక సంఘ పెద్దలు కలుగ చేసుకొని జాగాలు (ప్లేసులు) నిర్ణయించి వ్యాపారాలు చేసుకోమని గొడవలు పడవద్దని చెప్పారని ఆందోళనకారులు పేర్కొన్నారు. పస్తుతం ఇప్పుడు కొత్తగా నగరపాలక సంస్థ

లాటరీ విధానం ప్రవేశ పెట్టడం వలన సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. తక్షణం ఈ లాటరీ విదానాన్ని రద్దు చేసి,మార్కెట్ కు వచ్చి సరైన వ్యాపారులను గుర్తించి పూర్వ విధానాన్ని అమలు చేయాలని, తమకు తగిన న్యాయం చేయాలని కోరారు. సంఘం అధ్యక్షుడు అక్కల కోటేశ్వరరావు, ముసిరి నాగు,ఎడ్ల రమేష్, వాసుపల్లి నారాయణ,కూరం అప్పారావు,చిట్టిమేని ఎల్లయ్య, ఎడ్ల అను, వై పైడియ్య,అక్కల సత్యవతి, సక్కా నాగమ్మ, గొల్ల అచ్చియమ్మ, దేవరపల్లి పోశమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మార్వో హుస్సేన్

పి గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్

పి గన్నవరం నియోజకవర్గ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యాలయాన్ని శుక్రవారం తహసిల్దారు షేక్ హుస్సేన్ ప్రారంభించారు.ముఖ్యఅతిథిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు పి గన్నవరం ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల సంఘం వైస్ చైర్మన్ విప్పర్తి నిఖిల్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ.పి గన్నవరం నియోజకవర్గంలో జర్నలిస్టులు సంఘటితంగా ఒక వేదిక ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అన్నారు.జర్నలిస్ట్ అసోసియేషన్ తమవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని.విప్పర్తి వేణుగోపాలరావు తెలిపారు ఎంపీడీవో త్రిశూలపాణి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల పట్ల అభివృద్ధి సంక్షేమం పట్ల ప్రజలకు

అవగాహన కల్పించేందుకు జర్నలిస్టులు తమ పాత్ర పోషించాలన్నారు. అలాగే సమస్యల పట్ల అవగాహన కలిగి ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అంబాజీపేట ఇంచార్జ్ఎంపీడీవో బి మమత రెవిన్యూ అధికారులు నాయకులు జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు విత్తనాల నాగకిషోర్ ప్రధాన కార్యదర్శి జె.రాంప్రసాద్ ట్రెజరర్ కోనసత్తిబాబు. ఉపాధ్యక్షులు షేక్ దొరబాబు మాలే దుర్గాప్రసాద్ వేంద్ర శ్రీనివాసరావు తాటికాయలు ధనరాజ్ ఎస్.కే.అహ్మద్. వై.శ్రీనివాస్. అడ్డాల రాజు.గుత్తుల ఏడుకొండలు.పుచ్చకాయల అశోక్ నారాయణ.అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా నక్కా సింహాచలం

మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:-

మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ప్రముఖ దళిత నాయకుడు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నక్కా సింహాచలం శుక్రవారం ద్వారపూడి మార్కెట్ కమిటీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులుగా ప్రముఖ దళిత నాయకులుగా నియోజకవర్గలో అందరికీ సుపరిచితులుగా పేరుగాంచిన నక్క సింహాచలం కు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఇవ్వడం పట్ల నియోజవర్గ వైసిపి కేడర్ అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. తనకు ఈ పదవినిచ్చిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకి అభినందనలు తెలియజేశారు. ఆ రానున్న ఎన్నికల్లో తోట విజయానికి కృషి చేస్తానని ముఖ్యంగా కపిలేశ్వరం మండలంలో భారీ మెజార్టీ తీసుకురావడానికి విశ్వ ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు, కొప్పిరెడ్డి పద్మావతి, సాధనాల శివ

భగవాన్, జెడ్పిటిసి కురుపుడి భవాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మాదిగలకు తెదేపాలో ఎమ్మెల్యే సీటు కేటాయించాలి

అంబాజీపేట (విశ్వం వాయిస్ న్యూస్)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మాదిగలకు ఒక ఎమ్మెల్యే సీటు కేటాయించాలని పి. గన్నవరం తెదేపా మాదిగ సామాజిక వర్గ ముఖ్య నేతలు తుని (తేటగుంట) లో శాసన మండలి ప్రతిపక్ష నేత పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడిని పి.గన్నవరం నియోజకవర్గ శ్రేణులు శుక్రవారం రామకృష్ణుడుని కలిసినట్లు విలేకరులకు తెలిపారు. తెలుగుదేశం పార్టీ మాదిగ సామాజిక వర్గ ముఖ్యనేతలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ హెచ్ ఆర్డీ సభ్యుడు దళితరత్న నేదునూరి వీర్రాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ యువనాయకుడు కె.పెదపూడి గ్రామం తెదేపా నాయకులు మంద రాజేష్ తదితరులతో కలసి కోనసీమలో ఉన్న మూడు రిజర్వుడు శాసనసభ స్థానాలు గత 76 సంవత్సరాల నుండి యస్సీలలో ఒకే (మాల) సామాజిక వర్గం వారికే కేటాయిస్తున్నారని యస్సీ మాదిగ సామాజిక వర్గం వారికి రాజ్యాంగ బద్ధ పదవులలో అవకాశం కల్పించాలని కోరుతూ యనమల రామకృష్ణుడుకి లిఖిత పూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా యనమల రామకృష్ణ మాదిగలకు కోనసీమ జిల్లాలో రాజకీయ అవకాశం కల్పించేలా కృషి చేస్తానని అన్నారు. అనంతర రాష్ట్ర యస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితుడైన పెదపూడి శ్రీనివాసరావు రామకృష్ణుడుకి పూలబొకే ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.

లబ్ధిదారులకు ఉచిత ఉజ్జ్వల గ్యాస్‌లు పంపిణీ

ఏలేశ్వరం,మార్చి 15: విశ్వం వాయిస్ న్యూస్...

ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీ పురం గ్రామ సర్పంచ్ వీరం రెడ్డి భార్గవి ఆధ్వర్యం లో ఈరోజు బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ గారు మహిళలకు ఉచిత గ్యాస్ లను పంపిణీ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా పేద ప్రజలకు మేలు కలుగుతుందని,గ్రామీణ ప్రాంతాలలో ఆవాస్ యోజన,కిసాన్ సమ్మన్ నిధి, రైతుల ఎరువులపై సబ్సిడీ, గరిబ్ కళ్యాణ్ అన్న యోజన పథకాలు ద్వారా ప్రజలకు లబ్ది చేకూరుతుందని చిలుకూరి రామ్ కుమార్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రయోజనాలు దృష్ట్య రాబోయే ఎన్నికల్లో బిజెపి,టీడీపి ,జనసేన కూటమికి ప్రజలు మద్దతు తెలిపాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పతివాడ వెంకటేశ్వరరావు,మండల ప్రధాన కార్యదర్శి బంధం అనిల్ కుమార్, విస్తారక్ యార్లగడ్డ వెంకట్రాయుడు,యువ మోర్చ మండల అధ్యక్షులు మళ్ల మురళి కృష్ణ పాల్గొన్నారు.అనంతరం ఏలేశ్వరం లో భాజపా నాయకులు ఉమ్మిడి వెంకటరావు గృహం వద్ద మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, ఉమ్మిడి వెంకటరావు,కొల్లా శ్రీనివాస్, దొంతం శెట్టి చంద్ర శేఖర్,ఏనుములు రాజా,మురళి ,వెంకట్రాయుడు పాల్గొన్నారు.

రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ పరువు ప్రపంచ వ్యాప్తంగా సి ఏం జగన్ తీశారు

- రాజమండ్రి నగర ఇన్చార్జ్ అత్తి (అనుశ్రీ) సత్యనారాయణ

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:

రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ పరువు ప్రపంచ వ్యాప్తంగా సి ఏం జగన్ తీశారని జనసేన పార్టీ ప్రభుత్వంపై మండిపడ్డారు. స్థానిక రాజమహేంద్రవరం 41వ డివిజన్ లో రాజమహేంద్రవరం నగర తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు షఉరిటీ ,భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో జనసైనికులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ తో కలసి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.చిత్తశుద్ధి లేని వైసిపి పరిపాలనలో రాష్ట్రం అన్ని విధాల సర్వనాశనం అయిందని వచ్చే ఎన్నికల్లో వైసీపీ పాలనకు ముగింపు పలకాలని కోరారు. జనసేన టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు పైడిరాజు, నల్లంశేట్టి వీరబాబు, సిటీ కార్యదర్శులు అల్లాటి రాజు, విన్న వాసు, సిటీ సంయుక్త కార్యదర్శి గొరిశెట్టి చైతన్య జనసైనికులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ యువనేత రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు

అంబాజీపేట (విశ్వం వాయిస్ న్యూస్)

తెలుగుదేశం పార్టీ యువనేత నేదునూరి రాజ్ కుమార్ జన్మదిన వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి చిన్నం బాల విజయరావు ఏర్పాటు చేసిన కేకు కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. సొసైటీ మాజీ అధ్యక్షులు గణపతి రాఘవులు మాజీ జడ్పీటీసీ బొంతు పెదబాబు, టీడీపీ మండల కార్యదర్శి గుడాల ఫణి , ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగాబత్తుల సుబ్బారావు నాయకులు, రవణం రాము, దొమ్మేటి శ్యామ్, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ (గంగిరెద్దుల) యడ్లపల్లి తుక్కియ్య, తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో రాజ్ కుమార్ ను ఘనంగా సత్కరించారు

గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాల కవాతు

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛాయుతంగా, సజావుగా సాగే ఓట్ల ప్రక్రియను కాంక్షిస్తూ కేంద్ర సరిహద్దు సాయుధ బలగాలు కాకినాడ జిల్లాలోని ప్రధాన సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర సరిహద్దు సాయుధ బలగాలు కవాతు(మార్చ్ ఫాస్ట్)ను నిర్వహిస్తూ ఉన్నాయి. ఈ పరంపరలో ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని కత్తిపూడి, పెదమల్లాపురం, శంఖవరం గ్రామాల్లోని ప్రధాన వీధుల రహదారుల్లో ఈ కవాతును నిర్వహించాయి. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలను నిర్వహించడం, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛగా వినియో గించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడం, ఎన్నికలు అంటే ప్రజల్లో ఉన్న భయం, ఆందోళనలను పోగొట్టడం, ఓటర్లకు ధైర్యాన్ని కల్పించం లక్ష్యంగా సంకల్పించిన కేంద్ర సరిహద్దు సాయుధ బలగాలు ఈ కవాతును చేపట్టాయి. అంతేకాకుండా ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కోవాలని కేంద్ర బలగాలు మైక్ ప్రకటన ద్వారా ఓటర్లకు పిలుపును ఇచ్చాయి. ఎన్నికల్లో ఎలాంటి అల్లర్లు, గొడవలు, దొమ్మీలు, దోపిడీలు, ఎటువంటి అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడటం, శాంతి భద్రతలను పరిరక్షించడం ఈ కవాతు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిస్తామని ప్రజలకు బీఎస్ఎఫ్ బలగాలు భరోసా కల్పించాయి. ప్రజా రక్షణ కూడా మా ధ్యేయమని పోలీసులు తెలిపారు. కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీస్ బలగాలు పాల్గొన్నాయి.

పట్టా స్థలానికి సర్వహక్కులు
- ఎంపీపీ శ్రీలక్ష్మీ, జెడ్పీటీసీ సుబ్బారావు

కరప, విశ్వంవాయిస్ న్యూస్:

నవరత్నాల్లో భాగంగా పేదలకు అందించిన ప్రభుత్వ ఇంటి స్థలానికి సంపూర్ణ హక్కులతో దస్తావేజులు ఇవ్వడం సీఎం జగన్ తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పు అని ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు, జెడ్పీటీసీ యాళ్ల సుబ్బారావు అన్నారు. మండల కేంద్రం కరప చిరంజీవి కల్యాణ మండపంలో శుక్రవారం లబ్దిదారులకు శాశ్వతహక్కులు కల్పిస్తూ రిజిష్టర్డ్ దస్తావేజులను నాయకులు, అధికారులు అందజేశారు. ఈసందర్భంగా గ్రామసర్పంచ్ సాదే ఆశాజ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన చరిత్ర ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందన్నారు. స్థలాలు ఇవ్వడంతో పాటు లబ్దిదారులు రూపాయి ఖర్చు లేకుండా ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి ఇళ్ల పట్టాలను అందిస్తున్నామని వివరించారు. చంద్రబాబునాయుడు ఏనాడైనా ప్రజలకు సంక్షేమ పథకాల అందించారా? అని స్థానికలను అడిగి తెలుసుకున్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించి ఎన్నికలకు సిద్ధమవుతున్నారని మీరు కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా కన్నబాబును, ఎంపీగా చలమలశెట్టి సునీల్ ను చేసేందుకు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భోగిరెడ్డి సూర్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ నక్కా వీరభద్రరావు, వైఎస్సార్సీపీ నాయకులు నక్కా సత్తిబాబు, సాదే లోహిదాస్, కారపురెడ్డి రూపేంద్ర, పేపకాయల శ్రీను, రాయుడు శ్రీనివాస్, ఇన్ఛార్జ్ కార్యదర్శి కె.కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి దరఖాస్తులకు ఆహ్వానం
- జనభా ప్రాతిపదికన వెనుకబడిన తరగతులకు సీట్లు

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:

సార్వత్రిక ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న తరుణంలో రాష్ట్రంలో కొత్త, కొత్త రాజకీయ పార్టీలు ఆవిర్భవిస్తున్నాయి. ఈ క్రమంలో మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహానాయకుల ఆశయాలతో 2016లో ఏర్పాటుచేసిన కొత్త పార్టీని ప్రోత్సహించండి – కొత్తగా ఆలోచించండి అనే నినాదంతో భారతీయ చైతన్య పార్టీ ప్రజల ముందుకు వస్తోంది . వచ్చే ఎన్నికల్లో ఉభయగోదావరి జిల్లాల లోనూ పార్టీ తరఫున పోటీ చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కట్టా కృష్ణ తెలిపారు. తమ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులతో పాటు, స్వతంత్రంగా పోటీ చేసే అభ్యర్థులకు తమ పార్టీ మద్దతిస్తుందని తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కృష్ణ మాట్లాడుతూ, శాస్త్రీయ పద్ధతిలో పేదరికాన్ని , నిరుద్యోగాన్ని నిర్మూలించే విధంగాను, స్వశక్తి పై జీవించే విధంగా ప్రజల జీవన ప్రమాణాలను పెంచే విధంగా పార్టీ వాస్తవ కార్యాచరణను రూపొందించిందన్నారు. భారతీయ సమాజంలో ముఖ్యంగా రాష్ట్రంలో జనాభాలో సగం మంది పైగా వెనుకబడిన తరగతుల ప్రజలు ఉన్నారని, వారికి చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యన్ని ప్రస్తుత ప్రధాన రాజకీయ పార్టీలు కల్పించలేకపోతున్నాయని విచారం వ్యక్తం చేశారు. తమ పార్టీ జనభా ప్రాతిపదికన వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు సీట్లు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. తమ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులతో పాటు, స్వతంత్రంగా పోటీ చేసే అభ్యర్థులకు తమ పార్టీ మద్దతిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో సహజ వనరుల ఆధారంగా ప్రతి కుటుంబం కోటి రూపాయల చర, స్థిర ఆస్తి కలిగి ఉండాలన్నది తమ పార్టీ సిద్ధాంతమన్నారు. ప్రస్తుత సమాజంలో అగ్ర కులాల పేదల మనుగడ కోసం వారే నడుము బిగించాలని, లేదంటే మరో దశాబ్ద కాలం లో మానవ జాతి విలువలు నశించిపోతాయని ఐక్యరాజ్య సమితి హెచ్చరించిన సంగతిని ఈ సందర్భంగా కృష్ణ గుర్తు చేశారు. ఈ ఆలోచనతోనే పేద ,మధ్యతరగతి ప్రజల మనుగడ కోసం సొంత రాజకీయ పార్టీ అవసరాన్ని గుర్తించి 2016లో భారతీయ చైతన్య పార్టీని స్థాపించామన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర దేశంలో 80 శాతం మందికి ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అందరికీ ఆర్థిక సమానత్వం, ఆత్మగౌరవం సాధించే దిశగా భారతీయ చైతన్య పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ కొత్త రాజకీయపార్టీని నిలబెట్టవలసిన బాధ్యత పేద, మధ్యతరగతి ప్రజలదేనన్నారు. వర్తమాన సమాజానికి అనుగుణంగా కొత్త ఆలోచనలతో, సిద్ధాంతాలతో ముందుకు వస్తున్న భారతీయ చైతన్య పార్టీ కి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని కట్టా కృష్ణ విజ్ఞప్తి చేశారు.

ఊరూరా బీజేపీ జెండాలు అవిష్కరణ

ఏలేశ్వరం ,మార్చి 15. విశ్వంవాయిస్ న్యూస్..

ఈరోజు బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ గారి ఆధ్వర్యం లో సిరిపురం గ్రామం నుండి మండల పరిధిలోని 8 గ్రామాలలో బీజేపీ స్థూపాలు ప్రారంభించి, పార్టీ జెండాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భముగా జిల్లా అధ్యక్షులు చిలుకూరి మాట్లాడుతూ రాష్ట్రం లో బీజేపీ,టీడీపి,జన సేన పార్టీ ల కలయిక శుభపరిణామం అని అన్నారు. ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళతామని చెప్పారు. ఈ నెల 17 న చిలకలూరిపేట జరిగే ఉమ్మడి భారీ బహిరంగ సభ కు ప్రధాని మోడీ హాజరైతున్నరని తెలిపారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు సింగిలిదేవి సత్తిరాజు,కొల్లా శ్రీనివాస్, వెలుగూరి హరే రామ, ఉమ్మడి వెంకట్రావు,కర్రి ధర్మరాజు,కంద వీరాస్వామి, కూరాకుల రాజా తదితరులు పాల్గొన్నారు .

రంప చోడవరంలో టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నాయకులకు, కార్యకర్తలకు టీడీపీ, జనసెన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి మిరియాల శిరీష పిలుపు

రంప చోడవరం (విశ్వం వాయిస్ న్యూస్) :

ఒక సామాన్య మద్య తరగతి కుటుంబానికి చెందిన తనకు రంపచోడవరం నియోజకవర్గం అసెంబ్లీ సీటు కేటాయించిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్ కు ,రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చం నాయుడు కి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు, బిజెపి నాయకులకు మిరియాల శిరీష దేవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం రంపచోడవరం లోని స్థానిక భాను కళ్యాణ మండపంలో టిడిపి ,బిజెపి, జనసేన పార్టీలు ఏర్పాటు చేసిన ఉమ్మడి పాత్రికేయుల సమావేశంలో రంపచోడవరం నియోజకవర్గం నూతన అబ్జర్వర్ చెల్లుబోయిన శ్రీనివాస్ ఉమ్మడి టిడిపి అభ్యర్థి శిరీష దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ తాను అంగన్వాడి వర్కర్ గా సుమారు 8 సంవత్సరాల పాటు పని చేశానని ఆ సమయంలో తన భర్త మఠం భాస్కర్ రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేసే వారిని అతనిపై ఉన్న కోపంతో ఎమ్మెల్సీ అనంతబాబు అంగన్వాడీ వర్కర్ గా పనిచేస్తున్న తనపై వేధింపులకు పాల్పడే వారని వాళ్ళ వేధింపులు భరించలేక అర్ధాంతరంగా ఉద్యోగాన్ని వదిలేసి తన భర్తతో పాటు పార్టీలో జరిగే కార్యక్రమాల్లో తిరిగే దానిని ఇటీవల వాళ్ళ కుటుంబ సభ్యులు ఇచ్చిన ప్రోత్సాహంతో రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు తెలుగుదేశం పార్టీలో దరఖాస్తు చేయడం జరిగిందని తన దరఖాస్తు పరిశీలించిన అధిష్టానం బిజెపి, టిడిపి ,జనసేన కూటమి ఉమ్మడి అభ్యర్థిగా తనను ప్రకటించారని తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గంలో అనంత బాబు అక్రమాలు అరికట్టాలంటే టిడిపి జెండా రంపచోడవరం నియోజకవర్గంలో ఎగరాలని దానికి కూటమిలోని ప్రతి నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు తెలుగుదేశం పార్టీ విజయానికి సహకరించాలని కోరారు.అనంతబాబు రంపచోడవరం నియోజకవర్గంలో నామమాత్రంగా ఎమ్మెల్యేను గెలిపించి వారిని అడ్డుపెట్టుకుని ఇక్కడ అభివృద్ధికి వచ్చిన కోట్ల రూపాయల నిధులను కాజేస్తున్నారని త్వరలోనే నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. అనంతరం రంపచోడవరం నియోజకవర్గం నూతన అబ్జర్వర్ చెల్లుబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ రంపచోడవరం టిడిపి సీటు శిరీష దేవికి ప్రకటించడంతో అక్కడక్కడ కొద్దిపాటి అసంతృప్తులు ఉన్నాయని వారు తమతో మాట్లాడి వాటిని సరిచేసుకోవాలని అలాగే అధిష్టానం ఇచ్చిన ఆదేశాలనుసారం వారు ప్రకటించిన అభ్యర్థిని గెలిపించడమే ధ్యేయంగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దేవీపట్నం టిడిపి మండల అధ్యక్షులు బుజ్జి, గంగవరం మండల అధ్యక్షులు పాము అర్జున్, టిడిపి రంపచోడవరం మాజీ అధ్యక్షులు అడబాల బాపిరాజు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్ , సిద్దా వెంకన్న జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు కాకి స్వామి ,రంపచోడవరం టిడిపి జనసేన పార్టీల సమన్వయకర్త కుర్ల రాజశేఖర్ ,రంపచోడవరం మండల జనసేన అధ్యక్షులు శ్రీనివాస్ మరియు 11 మండలాల టిడిపి, జనసేన ,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ-టీడీపీ-జనసేన ఎన్నికల శంఖారావం భారీ సభను విజయవంతం చేయాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం పిలుపు

కొత్తపేట మార్చి15.విశ్వం వాయిస్ న్యూస్.

రేపు చిలకలూరిపేటలో జరగనున్న మూడు పార్టీలు-బీజేపీ,టిడీపి, జనసేన పార్టీల సంయుక్త సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొంటున్న సభను విజయవంతం చేయాలని పాలూరి కోరారు. నరేంద్ర మోదీ పర్యటనపై ఇప్పటికే ప్రధానమంత్రి కార్యాలయం నిర్ణయం తీసుకుంది. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలతో కూడిన కమిటీని నిన్న నియమించారు.ప్రధాని మోదీ రేపు రాష్ట్రంలో పర్యటించనున్నారు. చిలకలూరిపేట సమీపంలోని బొప్పిడిలో బీజేపీ-టీడీపీ-జనసేన సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎన్నికల శంఖారావం భారీ సభకు హాజరుకానున్నారు.10 ఏళ్ల తర్వాత మోదీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఒకే వేదికపైకి జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో దశ దిశా నిర్దేశం చేయుటకు వస్తున్న అతిరథమహారథుల మహానాయకుల విచ్చేస్తున్నారు ఉమ్మడి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు మూడు పార్టీలకు చెందిన నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు.కోనసీమజిల్లాలో ఉన్న నాయకులు,భూత్ కమిటీ, శక్తికేంద్రాలు సభ్యులు అభిమానులు తెలుగుదేశం-జనసేన-బిజేపీ ఉమ్మడి కుటుంబ సబ్యులు పాల్గొని విజయవంతం చేయాలని పాలూరి పిలుపునిచ్చారు

పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు హాల్ టికెట్ చూపించి ఉచిత బస్సు సౌకర్యము వినియోగించుకోవచ్చు

కొత్తపేట మార్చి 15. విశ్వం వాయిస్ న్యూస్.

కొత్తపేట మండలంలో 2024 మార్చి నెలలో జరుగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసామని యం ఈ ఓ యం.హరి ప్రసాద్ తెలిపారు. మండలంలో 940 మంది రెగ్యులర్ విద్యార్థులు, 111 మంది ప్రైవేట్ విద్యార్థులు మొత్తం 1051 మంది పరిక్షలకు హాజరవుతారన్నారు. కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 230 మంది, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 240 మంది , జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 229 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చప్పిడివారిపాలెంలో 157 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వానపల్లిలో 155 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని వివరించారు మార్చి 18 నుంచి మార్చి 27 వరకు ఉదయం 9.30 నుండి 12.45 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. విద్యార్థులు 8.30 నిమిషాలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు హాల్ టికెట్ చూపించి ఉచిత బస్సు సౌకర్యము వినియోగించుకోవచ్చు అన్నారు.

ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఏలేశ్వరం మార్చి 15. విశ్వం వాయిస్ న్యూస్...

ఏలేశ్వర:స్థానిక బిజెపి కార్యాలయంలో ప్రత్తిపాడు నియోజకవర్గం బిజెపి నాయకులు ఉమ్మడి వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షుడు చిలుకూరి రాంకుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా చిలుకూరి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు విస్మరించేందుకు సిద్ధంగా ఉన్నారని ఇందులో భాగంగా రాష్ట్రంలోని బిజెపి,జనసేన, టిడిపి పొత్తులు పెట్టుకుని ఎలక్షన్లలో పోటీ చేసేందుకు కూటమి నిర్ణయించుకుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.ఇందులో భాగంగా కాకినాడ జిల్లాను స్మార్ట్ సిటీగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.అలాగే కత్తిపూడి నుండి కాకినాడ వరకు హైవే నిర్మాణం,జిల్లాలో ఫిషింగ్ హార్బర్లు, పోర్టు నిర్మాణాలు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలోని జగన్ పాలనలో ఎక్కడా లేని అవినీతి ఎపిలో జరిగిందని ఆయన ఆరోపించారు. జగన్ ప్రభుత్వంలో నవరత్నాల పేరిట ఎంతో కొంత పేదలకు లబ్ధి చేకూరిన అందులోనూ అవినీతి అధికంగా జరిగిందని అన్నారు. జగన్ పాలనను గద్దె దించేందుకు మూడు పార్టీలు కలిసి రానున్న సార్వత్రిక ఎన్నికలలో ముందుకు సాగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొల్లా శ్రీనివాస్, దొంతంశెట్టి చంద్రశేఖర్, పోతాబత్తులు పెదబాబు, యువ మోర్చా నాయకులు తదితర నియోజకవర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకర్షణలకు లోను కాకుండా, లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలి..

బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమం బాలికలకు వరం.. డాక్టర్ ప్రత్యూష

రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :

ఆకర్షణలకు లోను కాకుండా, లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలని డాక్టర్ ప్రత్యూష పేర్కొన్నారు. మండల కేంద్రమైన రాయవరంలో ఎంపీడీవో కార్యాలయ సమావేశపు హాలులో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మహిళ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. సిడిపిఓ, ఏ గజలక్ష్మి అధ్యక్షుతన జరిగిన సమావేశంలో డాక్టర్ ప్రత్యూష ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బాలికలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా, పరిపూర్ణ ఆరోగ్యంతో ఉంటూ, మానసిక వికాసాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఆకర్షణలకు లోను కాకుండా, లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలన్నారు. శారీరక మానసిక పరిపక్వత లేని బాల్యవివాహాలను, బాలికలు వ్యతిరేకించాలన్నారు. అటువంటి సంఘటనలు ఎదురైతే తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, తమ అభిప్రాయాలను సూటిగా చెప్పాలన్నారు. బాలికల చట్టం పై అవగాహన కల్పించారు. హెల్త్ ఎడ్యుకేటర్ ఏ .సరోజిని , హెచ్ వి, రాజకుమారి, ఏఎన్ఎం ఐబీఎస్ సుధా తదితరులు మాట్లాడుతూ బాలికా విద్య, బాలికల హక్కులు, బాల్యవివాహాలు, లింగ వివక్ష తదితర అంశాలపై వారి అవగాహన కల్పించారు. సిడిపిఓ గజలక్ష్మి మాట్లాడుతూ మహిళల్లో పెట్టుబడి పెట్టి వారి పురోభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. అనంతరం ఆడపిల్లను రక్షిద్దాం... ఆడపిల్లను చదివిద్దాం అనే లోగో స్టిక్కర్లను, బాల్య వివాహాల నిషేధ పోస్టర్ను అతిథులు ఆవిష్కరించారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు, కిషోర్ బాలికలకు ,గ్రామస్థాయిలో అంకిత భావంతో సేవలందిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది, పంచాయితీరాజ్ ,ఐసిడిఎస్ సిబ్బందిని సత్కరించి మెమెంటోలు అందజేశారు. తొలుతగా ఎంపీడీవో కె. వెంకటలక్ష్మి, సిడిపిఓ ఏ. గజలక్ష్మి, డాక్టర్ ప్రత్యూష తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఒ డి శ్రీనివాస్, హెచ్ వి, బి. సత్యవతి, జి .సుజాత , రాణి, పి. సునీత, విష్ణుకుమారి, అంగన్వాడి యూనియన్ నేతలు డి. ఆదిలక్ష్మి, ఎస్. కృష్ణకుమారి ,జి .పద్మావతి, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం సాకారం
యువ నాయకులు తోట పృథ్వీరాజ్

రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:

మహిళల ఆర్థిక పరిపుష్టే పరమవాదిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆసరా, వైయస్సార్ చేయూత పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తనయుడు తోట పృథ్వీరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెదురుపాక సావరం గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం సర్పంచ్ కాకి కృష్ణవేణి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువ నాయకులు తోట పృథ్వీరాజ్ పాల్గొని మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమైందని ఆయన అన్నారు. ప్రజలు గ్రామంలోనే అన్ని సేవలు పొందాలని గొప్ప ఆశయంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. గ్రామంలో 30 లక్షల రూపాయల సిసి రోడ్లు, సీసీ డ్రైన్లు, 20 లక్షల రూపాయల గ్రామ సచివాలయ భవనం వంటి అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగింది అన్నారు. అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా తోట త్రిమూర్తులను గెలిపించి, జగన్మోహన్ రెడ్డికి అఖండ విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే , ఎంపీ ల ను గెలిపించాలని పృథ్వీరాజ్ కోరారు. అనంతరం గ్రామంలో ఉన్న మహిళా శక్తి సంఘాలకు నాలుగో విడత 75 సంఘాలకు 73 లక్షల 51వేలు 414 రూపాయల ఆసరా చెక్కులను, 23 మందికి చేయూత పథకం కింద 43 లక్షల 68 వేల 750 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నౌడు వెంకటరమణ, జడ్పిటిసి నల్లమిల్లి మంగతాయారు వెంకటరెడ్డి, ఎంపీటీసీ మేడిశెట్టి నాగమణి, ఉప సర్పంచ్ వెలగల సత్యనారాయణరెడ్డి, తాసిల్దార్ ఆర్వి కృష్ణారావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పి రామారావు, ఏపిఎం షేక్ నాజర్, ఈవోపీఆర్డి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వైద్య సేవకుడు 'డా.విప్పర్తి'కు ఘన నివాళి

కరప, విశ్వంవాయిస్ న్యూస్:



ప్రజా వైద్య సేవకుడు డా.విప్పర్తి నాగరాజు సుదీర్ఘకాలం పాటు పేద ప్రజలకు వైద్య వృత్తి ద్వారా ఉత్తమ సేవలు అందించారని పలువురు ఆయన సేవలను కొనియాడారు. ఈనెల 13వ తేదీన కరపలో ఆయన స్వగృహం నందు మృతి చెందారు. గురువారం భూస్థాపితం వరకు ఆయనకు పరిచయం ఉన్నవారు, కుటుంబస్తులు, అభిమానులు అనేక మంది వచ్చి ఘన నివాళు లర్పించారు. శుక్రవారం ఆయన జ్ఞాపకార్థ కూడికను కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన కుమారుడు సుదర్శన్ కుమార్ మాట్లాడుతూ రంగంపేట, నగరం, సోంపేట, ఇందుకూరుపేట, దుగ్గదూరు, అమలాపురం కాకినాడ ఏపీఎస్పీ, పెదపూడి తదితర ప్రాంతాల్లోని పీహెచ్సీలలో వైద్య అధికారిగా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో డిప్యూటీ డీఎంహెచ్వో గా, విశాఖపట్నం జిల్లా అడిషనల్ డీఎంహెచ్వో గా శ్రీకాకుళం జిల్లా వైద్యాధికారిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ గా పనిచేసారన్నారు. సుమారుగా 40 సంవత్సరాలు పాటు ఉద్యోగ వృత్తిలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన ఉత్తమ సేవలు అందించి 2000వ సంవత్సరంలో వైద్యశాలలో పదవీవిరమణ చేసినా మరో 24 సంవత్సరాలపాటు కరప మండలం, పెదపూడి మండలం పరిసర ప్రాంతాల పేద ప్రజలకు "తోటలోడాక్టరు"గా వైద్య సేవలు అందించి ప్రజల మనసుల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారని ఆయన సేవలను కొనియాడారు. కోవిడ్ వంటి భయంకరమైన పరిస్థితుల్లో కరపలో నిత్యం ప్రజలకు అందుబాటులో వుండి వైద్య సేవలు అందించారని ఈ సందర్భంగా డా.నాగరాజు సేవలను గుర్తు చేసుకున్నారు.

అక్కచెల్లెమ్మల ఆత్మగౌరవాన్ని కాపాడింది జగనన్నే
- ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు,
పెదకొత్తూరు గ్రామసర్పంచ్ చింతా నాగలక్ష్మి
- లబ్దిదారులకు ఇళ్లస్థలాలు స్వాధీనం

కరప, విశ్వంవాయిస్ న్యూస్:

అక్కచెల్లెమ్మల ఆత్మగౌరవాన్ని కాపాడి వారికి సమాజంలోనూ, కుటుంబంలోను సముచిత గౌరవాన్నిచ్చింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు, పెదకొత్తూరు గ్రామసర్పంచ్ చింతా నాగలక్ష్మి అన్నారు. శుక్రవారం పెదకొత్తూరులో 125 మందికి కరప సెంట్రల్ లేఅవుట్లో లబ్దిదారులకు ఇంటిపట్టా శాశ్వత హక్కు పత్రాలను వారు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీలక్ష్మీ సత్తిబాబు, సర్పంచ్ నాగలక్ష్మి మాట్లాడుతూ అక్కచెల్లెమ్మల బాధలన్నింటినీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తొలగించారని అన్నారు. సెంట్రల్ లేఅవుట్లో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పెదకొత్తూరు గ్రామానికి చెందిన లబ్దిదారులు 125 మందికి గతంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ఇళ్లస్థలాల పట్టాలు అందజేశారన్నారు. సొంతింటికలను సాకారంచేసిన సీఎం జగన్, ఎమ్మెల్యే క

అందాల షో తో దిశా అదుర్స్

లోఫర్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల పరిచయం అయిన ముద్దుగుమ్మ దిశా పటానీ. ఈ అమ్మడు మొదటి సినిమాతో టాలీవుడ్ లో సక్సెస్ దక్కించుకోలేక పోయింది. అదే సమయంలో హిందీలో ధోనీ సినిమాలో నటించే అవకాశం దక్కడం, ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో అక్కడ బిజీ అయ్యింది. లీవుడ్ లో ఈ అమ్మడి జోరు కంటిన్యూ అవుతోంది. బాలీవుడ్ లో ఈ అమ్మడు వరుసగా చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను సొంతం చేసుకుంటూ ఉంది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలతో రెగ్యులర్ గా నెట్టింట వైరల్ అవుతూనే ఉంటుంది.తాజాగా లైఫ్ స్టైల్ ఆసియా ఇండియా మ్యాగజైన్ కోసం దిశా పటానీ అందాల ఆరబోత ఫోటో షుఉట్ తో కవర్ పేజీకి ఫోజ్ ఇచ్చింది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ ఈ ఫోటోలతో మరో సారి నిరూపితం అయ్యిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

అందుకు క్లాస్‌లో బెంచీలు తుడిచి..

బ్యాగ్రౌండ్ ఉన్నా ఆడిషన్ ఇచ్చి..

అలియా భట్ బర్త్‌డే స్పెషల్

''ప్రముఖ దర్శక, నిర్మాత కుమార్తె కదా.. అందుకే అవకాశాలొస్తున్నాయి''.. నటి అలియాభట్‌పై ఒకప్పుడు కొందరి అభిప్రాయమిది. సినిమాతోనే వారికి సమాధానం చెప్పాలని ఆమె నిర్ణయించుకుంది. అలా ఉత్తమ నటిగా జాతీయ అవార్డు అందుకుంది. నేడు ఆమె పుట్టినరోజు సందర్భంగా ఆ ప్రయాణాన్ని చూద్దాం..

400 మందితో పోటీపడి..

మహేశ్ భట్– సోనీ రజ్దాన్ దంపతుల కుమార్తె అలియా భట్. వీరి పేరు వాడుకోకుండా స్వతహాగా సినిమాల్లో రాణించాలనుకుంది. అందుకే 'ఒక్క ఛాన్స్..' అంటూ సినిమా ఆఫీసుల చుట్టూ తిరిగేది. ఎట్టకేలకు.. కరణ్ జోహార్ తెరకెక్కించిన 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్' (2012)తో హీరోయిన్‌గా పరిచయమైంది. 400 మందితో పోటీ పడి ఆ అవకాశం సొంతం చేసుకుంది. స్టూడెంట్ పాత్రలో ఒదిగిపోయేందుకు మూడు నెలల్లో 16 కిలోల బరువు తగ్గింది. తొలి ప్రయత్నంలోనే ప్రేక్షకులను మెప్పించి, 'హైవే', '2 స్టేట్స్', 'కపూర్ అండ్ సన్స్' తదితర చిత్రాల అవకాశాలు సొంతం చేసుకుంది. "నా కెరీర్ ప్రారంభంలో నేను ఏ ఇంటర్వ్యూకు వెళ్లినా నెపోటిజం ప్రస్తావన వచ్చేది. సినీ బ్యాగ్రౌండ్ ఉంది కాబట్టే రాణించగలుగుతోందని అనేవారు. ఎంత కష్టపడి పనిచేస్తున్నా అలా ఎందుకు అంటున్నారో అర్థమయ్యేది కాదు" అని తనపై వచ్చిన విమర్శలపై ఓ సందర్భంలో స్పందించింది.

చీరంటే అంత ఇష్టం!

'ఉడ్తా పంజాబ్', 'రాజి', 'డియర్ జిందగీ', 'గల్లీ బాయ్', 'సడక్ 2'.. ఇలా సినిమా సినిమాకు వైవిధ్యం ప్రదర్శించిన ఆమెలోని మరో కోణాన్ని చూపించిన దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ. ఆయన తెరకెక్కించిన 'గంగూబాయి కాఠియావాడి' (2022) (%+ఖఅస్త్రబఖిఅ ఖ్ఖ్ష్ట్రఖ్ఖుఖ్ఖుఅఅ%) చిత్రంలో వేశ్యగా నటించి విమర్శకుల ప్రశంసలతోపాటు జాతీయ అవార్డు దక్కించుకుంది. ఆ పురస్కారాల ప్రదానోత్సవ వేడుకకు పెళ్లి చీరలో వెళ్లి, అందరి దృష్టిని ఆకర్షించింది. "స్టైలిష్ డ్రెస్సులు ధరించి అవార్డుల ఫంక్షన్లకు వెళ్లాలని చాలా మంది అనుకుంటారు. నా ఓటు శారీకే. అయినా వేసుకునే దుస్తులు కాదు వాటిని ధరించిన మనిషి ముఖ్యం" అని ఆ సమయంలో అభిప్రాయం వ్యక్తం చేసింది.

సీతగా ఆకట్టుకుని..

'ఆర్ఆర్ఆర్'తో టాలీవుడ్‌లోకి ఇంట్రీ ఇచ్చింది. సీత పాత్రలో ప్రేక్షకులను కట్టిపడేసింది. డబ్బింగ్ చిత్రం 'బ్రహ్మాస్త్రం'తోనూ మెప్పించింది. గతేడాది 'రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ'తో సందడి చేసిన ఆమె 'హార్ట్ ఆఫ్ స్టోన్'తో హాలీవుడ్‌లో అడుగుపెట్టింది. ప్రస్తుతం 'జిగ్రా'తో బిజీగా ఉన్న అలియా.. సంజయ్ లీలా తెరకెక్కించనున్న ఓ మల్టీస్టారర్‌లో, యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో రూపొందనున్న ఓ చిత్రంలో నటించనుంది. 2022లో వచ్చిన 'డార్లింగ్స్'తో నిర్మాతగా మారింది. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా ఆమె వ్యవహరించిన 'పోచర్' వెబ్‌సిరీస్ ఇటీవల 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో విడుదలై మంచి ఆదరణ పొందింది. తాను ప్రేమించిన నటుడు రణ్‌బీర్ కపూర్ వివాహమాడిన సంగతి తెలిసిందే. వీరి పాప పేరు రాహా. పలు సందర్భాల్లో అలియా పంచుకున్న విశేషాలివీ..

మరచిపోలేని జ్ఞాపకం

'నేను ముంబయిలోని జమ్నాబాయ్ నర్సీ స్కూల్లో చదువుకున్నా. రోజూ స్కూలుకెళ్లి బాత్‌రూమ్‌లో నిద్రపోయేదాన్ని. ఓ టీచరు నన్ను గమనించి, వారం పాటు తరగతి గదిలోని బెంచీలన్నింటినీ తుడవమని పనిష్మెంట్ ఇచ్చారు. ఆ సమయంలో అది చాలా ఇబ్బందికరంగా అనిపించింది. కానీ, ఇప్పుడు తలచుకుంటే నవ్వొస్తుంది. చేపలు, ఫ్రెంచ్ ఫ్రైస్, రసగుల్లా, పెరుగన్నం, పెసరపప్పు హల్వా వీటిని ఇష్టంగా లాగించేస్తా. ఏవి ఉన్నా లేకపోయినా భోజనంలో మాత్రం పెరుగు కచ్చితంగా ఉండాల్సిందే. మొదటినుంచీ నాకు పిల్లలంటే ఇష్టం. నేను పెంచుకునే పిల్లి పేరు ఎడ్వర్డ్"

ప్రభాస్‌తో నటించేందుకు..

"మొదటి నుంచీ నాకు డైరీ రాయడం అలవాటు. ఎంత ఆలస్యమైనా.. అలసటగా అనిపిస్తున్నా.. డైరీ రాసుకున్నాకే నిద్రపోతా. హీరోయిన్లలో కరీనా, కరిష్మా కపూర్లంటే ఇష్టం. హీరోల్లో షారుక్ ఖాన్, తెలుగులో ప్రభాస్. 'బాహుబలి' సినిమాలో ప్రభాస్ నటన ఎంతో నచ్చింది. అతడితో నటించే అవకాశం కోసం ఎదురు చూస్తున్నా" అని తెలిపింది.

ఫీల్డింగ్ జట్టు జాగ్రత్తగా ఉండాల్సిందే..

టీ-20 ప్రపంచకప్ నుంచి

ఐసీసీ కొత్త రూల్!

ఈ ఏడాది జూన్ నెలలో జరగనున్న టీ-20 వరల్డ్ కప్ నుంచి ఐసీసీ (ICC) మరో కొత్త నిబంధనను తెర మీదకు తీసుకు రాబోతోంది. ఇప్పటివరకు ప్రయోగాత్మకంగా అమల్లో ఉన్న స్టాప్ క్లాక్ నిబంధనను (Stop clock rule) టీ-20 వరల్డ్ కప్ నుంచి పూర్తి స్థాయిలో అమలు చేయనుంది. అటుపై వన్డేలు, టీ-20ల్లో ఈ నిబంధన అమలవుతుందని ఐసీసీ శుక్రవారం ప్రకటించింది. శుక్రవారం జరిగిన వార్షిక సమావేశంలో ఈ మేరకు ఐసీసీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ నిబంధన వల్ల దాదాపు 20 నిమిషాల సమయం ఆదా అవుతుందని ఐసీసీ భావిస్తోంది.

స్టాప్ క్లాక్ రూల్ అంటే ఏమిటి?

టీ-20, వన్డే క్రికెట్‌లో కొన్నిసార్లు ఓవర్ల మధ్య గ్యాప్ ఎక్కువగా ఉంటుంది. ఫీల్డింగ్ కెప్టెన్ ఒక ఓవర్ ముగిసిన తర్వాత మరో ఓవర్ ప్రారంభించేందుకు ఒక్కోసారి ఎక్కువ సమయం తీసుకుంటాడు. ఈ కొత్త నియమం ప్రకారం, ఇకపై ఒక ఓవర్ ముగిసిన నిమిషంలో రెండో ఓవర్ ప్రారంభం కావాలి. ఓవర్ ముగిసిన తర్వాత మైదానంలోని స్క్రీన్‌పై 60 సెకన్ల టైమర్ నడుస్తుంది. ఫీల్డింగ్ కెప్టెన్ ఆ పరిమితిలోపు రెండో ఓవర్ ప్రారంభించవలసి ఉంటుంది. అలా జరగకపోతే మొదటి రెండు సార్లు అంపైర్ హెచ్చరిస్తాడు. మూడో సారి కూడా అలా జరిగితే బౌలింగ్ జట్టుకు 5 పరుగుల పెనాల్టీ విధిస్తారు. అటుపై అలా జరిగిన ప్రతిసారి బ్యాటింగ్ జట్టుకు ఐదేసి పరుగులు జోడిస్తారు.

ఈ నిబంధన అమల్లో కొన్ని వెసులుబాట్లు కూడా కల్పించారు. ఒకవేళ ఓవర్ల మధ్యలో బ్యాటర్ క్రీజులోకి వచ్చినా, గాయం కారణంగా బ్యాటర్ మైదానాన్ని వీడుతున్నా, పరిస్థితులు అనుకూలించని సమయాల్లో ఈ నియమం రద్దవుతుంది. ఇక, టీ-20 ప్రపంచకప్ సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లకు రిజర్వ్ డేలను కేటాయించింది. అలాగే 2026 టీ-20 ప్రపంచకప్‌ను భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటాయి.

భారత క్రికెటర్ రిటైర్మెంట్ -

మైదానంలో భావోద్వేగం..!

ముంబై : టీమిండియా క్రికెటర్ ధావల్ కులకర్ణి (35) ఫస్ట్ క్లాస్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. ముంబైలోని వాంఖడే స్టేడియంలో విదర్భతో జరిగిన రంజీ ట్రోఫీ ఫైనల్ అనంతరం కులకర్ణి భావోద్వేగంతో కంటితడి పెట్టారు. తన చివరి మ్యాచ్‌లో ముంబై జట్టును కులకర్ణినే విజయతీరాలకే చేర్చడం విశేషం. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

విదర్భతో జరిగిన ఫైనల్‌లో ధావల్ కులకర్ణి తొలి ఇన్నింగ్స్‌లో మూడు, రెండో ఇన్నింగ్స్‌లో ఒక్క వికెట్ తీశారు. చివరి మ్యాచ్ ఆడుతున్న కులకర్ణికి.. మ్యాచ్ ముగించాలని ముంబై కెప్టెన్ అజింక్య రహానే బంతిని అందించారు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ.. ఉమేశ్ యాదవ్‌ను క్లీన్‌బౌల్డ్ చేసి జట్టును ఛాంపియన్‌గా నిలిపారు. అనంతరం కులకర్ణి భావోద్వేగానికి లోనయ్యారు. ఆటగాళ్లను హత్తుకొని కంటతడిపెట్టారు. ముంబైలోని ప్రతి ఆటగాడు కులకర్ణికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

కులకర్ణి వీడ్కోలుపై టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించారు. 'ముంబై యోధుడివి.. అద్భుతమైన కెరీర్' అంటూ కులకర్ణి ఫొటోతో రోహిత్ ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ పెట్టారు.

ఫైనల్ ముగిసిన అనంతరం ధావల్ కులకర్ణి మాట్లాడుతూ %్రా% "కెరీర్ ఆరంభాన్ని, ముగింపును అత్యున్నతంగా ముగించడం ప్రతి క్రికెటర్ కల. ముంబై తరఫున ఫైనల్ ఆడటం నాకు ఇది ఆరోసారి. అందులో అయిదు సార్లు టైటిళ్లు గెలిచాం. మ్యాచ్‌ను ముగించాలని రహానే నాకు బంతి అందివ్వడం గొప్పగా అనిపించింది. అసలు ఊహించలేదు. ఈ విషయంలో తుషార్ దేశ్‌పాండేకు కూడా థ్యాంక్స్ చెప్పాలి. తన చివరి రెండు ఓవర్లలో అతడు రెండు వికెట్లు తీసి కూడా నాకు బంతిని ఇవ్వడానికి అంగీకరించాడు" అని కులకర్ణి పేర్కొన్నారు.

ధావల్ కులకర్ణి తన కెరీర్‌లో 95 ఫస్ట్ క్లాస్, 130 లిస్ట్-ఏ మ్యాచ్‌లు ఆడారు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 281 వికెట్లు, లిస్ట్-ఏ మ్యాచ్‌ల్లో 154 వికెట్లు పడగొట్టారు. మరోవైపు భారత్ తరఫున కులకర్ణి 12 వన్డేలు, 2 టీ20లు ఆడారు. అంతర్జాతీయ క్రికెట్‌లో అతడు 22 వికెట్లు పడగొట్టారు. 2014 అరంగేట్రం చేసిన కులకర్ణి.. 2016 తర్వాత అవకాశాలు రాలేదు. ఇక 92 ఐపీఎల్ మ్యాచులలో 86 వికెట్స్ తీశారు

ముంబయికి షాక్.. ఫైనల్‌కు దూసుకెళ్లిన ఆర్సీబీ

దిల్లీ: డబ్ల్యూపీఎల్ సీజన్-2లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్‌ను ఆర్సీబీ (RCB) 5 పరుగుల తేడాతో ఓడించింది.ం

136 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ చేసిన ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి 130 పరుగులకే పరిమితమైంది. హర్మన్ ప్రీత్ కౌర్ (33) కీలక సమయంలో ఔట్‌కావడంతో ముంబయికి ఓటమి తప్పలేదు. అమేలీ కెర్(27బి), యాస్తికా భాటియా (19), హేలీ మ్యాథ్యూస్ (15), నాటసీవర్ (23) పరుగులు చేశారు. బెంగళూరు బౌలర్లలో శ్రేయాంక పాటిల్ రెండు వికెట్లు తీయగా, ఎలీస్ పెర్రీ, జార్జియా వేర్‌హామ్, సోఫీ మోలినెక్స్, ఆషా శోభనా తలో వికెట్ తీశారు. లక్ష్యం స్వల్పమే కావడంతో ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆడిన ముంబయి చివర్లో తడబడింది. బెంగళూరు బౌలర్ల కీలక సమయంలో అద్భుతంగా రాణించి తమ జట్టును విజయతీరాలకు చేర్చారు. ఈ ఆదివారం ఆర్సీబీ జట్టు ఫైనల్‌లో దిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది.

అంతకుముందు టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 6 వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసింది. ముంబయి బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంతో బ్యాటర్లు వరుసగా పెవిలియన్ బాట పట్టారు. క్లిష్ట సమయంలో ఎలీస్ పెర్రీ (66: 50 బంతుల్లో 8 ఫోర్లు, ఒక సిక్స్) గొప్పగా రాణించి జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించింది. ఓపెనర్లు స్మృతి మంధాన (10), సోఫీ డివైన్ (10)తో పాటు దిశా కసత్ (0), రిచా ఘోష్ (14), సోఫీ మోలినెక్స్ (11) విఫలమయ్యారు. ముంబయి బౌలర్లలో హేలీ మ్యాథ్యూస్, నాట్ సీవర్, సైకా ఇషాక్ తలో రెండు వికెట్లు పడగొట్టారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com